ప్రజాశక్తి

మంగళవారం 12 నవంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

అరకొర కేటాయింపులేనా..?

- ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.540 కోట్లు
- వెలిగొండకు రూ.340 కోట్లు
- అవసరం రూ.2 వేల కోట్లకుపైనే..
- 'గుండ్లకమ్మ'కు రూ.13 కోట్లు..
- భవనాశి చెరువు అభివృద్ధి ప్రస్తావన

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

బడ్జెట్‌లో అరకొర కేటాయింపులే జరిగాయి. రాష్ట్ర బడ్జెట్‌లో జిల్లాకు ఏం ప్రయోజనం జరిగిందనే దానిపై చూస్తే అంతా నిరాశే కనిపిస్తోంది. మరో వైపు ప్రతిపక్షాలు కూడా బడ్జెట్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాయి. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు నిధుల్లేవని వామ పక్ష పార్టీల నేతలు పెదవి విరిచారు. వైసిపి కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. పాలక పక్ష నేతలు బడ్జెట్ ప్రజలకు మేలు చేస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. శాఖల వారీగా కేటాయింపులు చూపారు. వాటిల్లో జిల్లాకు ఎంతన్నది ఇక్కడున్న లబ్ధిదారులు, ఆయా శాఖలకు వెళ్లే ప్రతిపాదనలు ఆధారంగా నిధులు వచ్చే అవకాశం ఉంది. జిల్లాలో కీలకమైన సాగునీటి ప్రాజెక్టులకు పెద్దగా నిధులు కేటాయించిన పరిస్థితి లేదు. ఒంగోలు ఇరిగేషన్ సర్కిల్‌కు రూ.540 కోట్లు కేటాయించారు. ఇందులో వెలిగొండ ప్రాజెక్టుకు రూ.340 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించారు. ఈ సారి కొద్దిగా పెంచారు. అయితే వాస్తవానికి ఈ ప్రాజెక్టుకు రూ.2 వేల కోట్లకు పైగానే అవసరం ఉంది. ఇటీవలే మంత్రులు పర్యటించారు. రెండేళ్లలో దీన్ని పూర్తి చేస్తామని చెప్పారు. ఇప్పటికే రూ.10 వేల కోట్ల వ్యయానికి చేరిన ఈ ప్రాజెక్టుకు ▶ 2లో

పాలకుల నిర్లక్ష్యం వల్లే..

వెలిగొండ నిర్మాణంలో జాప్యం

- ఉద్యమాలతో కొంతమేర కదలిక..
- ప్రాజెక్టు సందర్శనకు నేడు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు రాక

ప్రజాశక్తి-మార్కాపురం

'పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు' నిర్మాణంలో పాలకుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. నాలుగేళ్లలో పూర్తవ్వాల్సిన ప్రాజెక్టు మూడు దశాబ్దాలు కావస్తున్నా... నేటికీ నిర్మాణ దశలో ఉంది. పాలకుల నిర్లక్ష్యమే.. నిర్మాణంలో జాప్యానికి కారణమనేది అర్థమవుతోంది. వెలిగొండ ప్రాజెక్టు కోసం... నిర్వాసితులను ఆదుకునేందుకు కమ్యూనిస్టులు ఉద్యమిస్తూనే ఉన్నారు. ఉద్యమ ఫలితంగా పనుల్లో కదలిక కనిపించింది. అడిగేవారే లేకపోతే వెలిగొండ ప్రాజెక్టు శంకుస్థాపనతో ఆగిపోయేదని ఇక్కడి ప్రజలు భావిస్తున్నారు.

పశ్చిమ ప్రకాశం సస్యశ్యామలం కోసం వెలిగొండ జలాలు పారాల్సిందే.. కరువు కాటకాలతో ఏటా నష్టాల్లో మునిగిపోతున్న రైతన్నలు వెలిగొండ నీళ్లు ఎప్పుడొస్తాయా.? అని వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. 1996లో శంకుస్థాపన చేసినా... 2024కు కూడా ప్రాజెక్టు పూర్తి కాలేదు. వెలిగొండ ప్రాజెక్టు తప్ప నీటికి మరో మార్గం లేదు. సాగునీటితో పాటు తాగునీటి అవసరాలు తీర్చే ▶ 2లో

నేడు బివి.రాఘవులు రాక



ప్రాధాన్యత కలిగిన వెలిగొండ ప్రాజెక్టు పనుల్లో జాప్యం ఎందుకు జరుగుతుందో తెలుసుకునేందుకు మరోసారి వెలిగొండ సందర్శనకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బివి.రాఘవులు మంగళవారం రానున్నారు. పెద్ద దోర్నాల మండలంలోని కొత్తూరు వద్ద నిర్మాణంలో ఉన్న సొరంగ మార్గాలను పరిశీలిస్తారు. ఆ తరువాత మార్కాపురంలో జరిగే సదస్సులో ఆయన పాల్గొంటారు. వెలిగొండ పూర్తయ్యేందుకు మరోసారి ప్రజా పోరాటానికి బివి రాఘవులు రాక బలం చేకూర్చనుంది.

ప్రేమ పేరుతో మోసం చేశాడని..

- పెట్రోలు పోసుకొని యువతి ఆత్మహత్యాయత్నం
- ప్రియుడు పెళ్లికి నిరాకరించడంతో మనస్తాపం
- న్యాయం కోసం ఎస్పీ కార్యాలయానికి వచ్చి.. అక్కడే ఆత్మహత్యకు యత్నించిన వైనం..
- జిజిహెచ్‌కు తరలించిన పోలీసులు..
- బాధితురాలి పరిస్థితి విషయం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లా పోలీసు కార్యాలయం ఎదుట ఓ యువతి తన శరీరంపై పెట్రోలు పోసుకొని నిప్పంటించుకుంది. ప్రేమ పేరుతో మోసానికి గురైన ఆమె తీవ్ర మనస్తాపంతో ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. తీవ్రగాయాలపాలైన ఆ యువతిని పోలీసులు జిజిహెచ్ ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగానే ఉంది.

కర్ణాటకకు చెందిన యువతి, పొదిలి సమీపంలోని చినారికట్లకు చెందిన మత్తయ్య అనే యువకుడు శింగరాయకొండలోని రొయ్యల ఫ్యాక్టరీలో కొంత కాలంగా పని చేస్తున్నారు. వీరిద్దరి మధ్య పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఇద్దరూ సహజీవనం చేస్తున్నారు. ఒంగోలులోనే రెండేళ్లుగా కలిసి ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే మత్తయ్యకు గతంలోనే పెళ్లయింది. భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఈ విషయాన్ని కర్నాటకకు చెందిన యువతికి చెప్పలేదు. పెళ్లి చేసుకోవాలని యువతి పలుమార్లు మత్తయ్యను పట్టుబట్టినా ఏదోఒకటి చెప్పి వాయిదా వేస్తూ వస్తున్నాడు. పైగా అమ్మాయి తల్లిదండ్రులు కూడా వీరి పెళ్లికి నిరాకరించినట్లు సమాచారం. ఇటీవల మత్తయ్య భార్యాపిల్లలను సరిగా చూసుకోకుండా వదిలేయడంతో పాటు ఇంటికి కూడా వెళ్లని కారణంగా ఏదో జరిగిందని భావించిన కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు. మత్తయ్య సోదరి తమ తమ్ముడు కనిపించడం లేదని తాజాగా పోలీసులకు ▶ 2లో

సోమవారం రాత్రి వెలుగు కార్యాలయం వద్దే నిద్రపోతున్న వీవోఏలు

విధుల్లోకి తీసుకోవాలని వీవోఏల నిరసన

వెలుగు కార్యాలయం వద్ద ధర్నా

4లో ▲

కొత్త ప్రభుత్వంలోనూ

నిరుద్యోగ యువతకు నిరాశే..

- ప్రజాపోరులో ప్రజలు పాల్గొనాలి
- కరపత్రాల పంపిణీలో సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాశక్తి-బాపట్ల

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూస్తున్న యువతకు నిరాశే ఎదురవుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య అన్నారు. అధిక ధరలు, నిరుద్యోగం, మహిళలపై దాడులు తదితర సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నవంబర్ 8 నుండి 15 వరకు ▶ 2లో

కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

ఉత్తమ ఉపాధ్యాయునికి అభినందనలు..

ముఖ్యమంత్రి చేతులు మీదుగా అవార్డు అందుకుంటున్న కె.వి.శ్రీనివాసరావు గారు

రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ అద్దంకి మండల శాఖ మాజీ అధ్యక్షులు,.. చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె.వి.శ్రీనివాసరావు గారు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారి సారధ్యంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న శుభ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ...

జగన్నాథం బాబురావు, యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్
సోమేపల్లి హనుమంతరావు, యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్
ఇట్టా రామారావు, అధ్యక్షులు
బేతాళ పూర్ణచంద్రరావు, ప్రధాన కార్యదర్శి
దామా రామాంజనేయులు, కోశాధికారి
కందుల గంగాధర్, జిల్లా కౌన్సిలర్
వినుకొండ సుధాకర్, గౌరవాధ్యక్షులు
భీమని వెంకటరత్నం, జిల్లా కౌన్సిలర్

యూటీఎఫ్ అద్దంకి మండల శాఖ

పాలకుల నిర్లక్ష్యం వల్లే..

వెలిగొండ నిర్మాణంలో జాప్యం

(మొదటిపేజీ తరువాయి)

వెలిగొండ ప్రాజెక్టు ఇక్కడి ప్రజలకు నిజంగా ఆశాజ్యోతి అనే చెప్పాలి. అంతటి ప్రాధాన్యత కలిగిన వెలిగొండను పాలకులు విస్మరించారు. 2004-09 మధ్య కాలంలో ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వెలిగొండపై దృష్టి సారించారు. ప్రాజెక్టులో 60 శాతం పనులను పూర్తి చేయగలిగారు. ఆ తరువాత కిరణ్‌కుమార్‌రెడ్డి, రోశయ్య, జగన్‌లు ముఖ్యమంత్రులుగా కొనసాగినా వెలిగొండ విషయంలో పెద్దగా శ్రద్ధ కనబర్చలేదు. సుదీర్ఘ కాలంగా సిఎంగా కొనసాగుతున్న నారా చంద్రబాబునాయుడు వెలిగొండపై ఆసక్తి కనబర్చలేదనే విమర్శలున్నాయి. ప్రస్తుతం చంద్రబాబే సిఎంగా కొనసాగుతున్నారు. ఇటీవలే ముగ్గురు మంత్రులు వెలిగొండను సందర్శించారు. వెలిగొండ పూర్త య్యేందుకు ఇంకా రెండేళ్ల సమయం పడుతుందని చెప్పుకొచ్చారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పిన మాటలను బట్టి చూస్తే వెలిగొండ ఇప్పట్లో పూర్తి చేస్తారనే నమ్మకం కలగడం లేదు. ప్రాజెక్టులో 90 శాతం పనులు పూర్తయినా... మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం వెనుకడుగు వేస్తోంది. ప్రాజెక్టు పూర్తయ్యిందంటే... నిర్వాసితులకు ప్యాకేజి ఇచ్చి సాగనంపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్యాకేజి రూ.1200 కోట్లకు పైగా అవసరం. మిగిలిన నిర్మాణ పనులకు రూ.2000 కోట్లు వెచ్చించాల్సి ఉంది. ప్రభుత్వ ఖజానా ఆశాజనకంగా లేకపోవడంతో ఈ ఐదేళ్లూ కూడా వెలిగొండలో పెద్దగా పురోగతి ఉండకపోవచ్చని తెలుస్తోంది.

ప్రాజెక్టు కోసం సిపిఎం ఉద్యమం..

వెలిగొండ ప్రాజెక్టు కోసం అప్పటి కమ్యూనిస్టు ఎమ్మెల్యేగా పూల సుబ్బయ్య అసెంబ్లీలో గళం విప్పారు. అప్పటి సిఎం ఎన్టీఆర్ కూడా పూల సుబ్బయ్య పేరుతో ప్రాజెక్టు రూపకల్పనపై సర్వే చేయాలని జీవో ఇవ్వడం జరిగింది. ఆ తరువాత వెలిగొండ ప్రాజెక్టు బీజం పడింది. వెలిగొండ ప్రాజెక్టు పనుల్లో డాక్టర్ వైఎస్ఆర్ కాలంలో తప్ప మిగిలిన కాలంలో పనులు వేగంగా జరగలేదు. ప్రాజెక్టు కోసం, నిర్వాసితుల కోసం సిపిఎం ఉద్యమించింది. పనుల్లో కొంత మేర కదలిక వచ్చింది.

వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం తగ్గించేందుకు గతంలో కుట్ర జరిగింది. సొరంగ మార్గం డయా తగ్గించారు. 9 మీటర్ల వ్యాసార్థంతో సొరంగం సరిపెట్టాలనుకున్నారు. 9 మీటర్ల సొరంగంతో అప్పుడప్పుడూ వచ్చే వరదలతో వెలిగొండ జలాశయం నింపడం సాధ్యం కాదు. దీనిపై మరో సొరంగం అవసరమని సిపిఎం అప్పట్లో ఉద్యమించింది. వెలిగొండ పరివాహక ప్రాంతంలో పాదయాత్రలు చేపట్టింది. 2006లో బివి రాఘవులు కూడా పాదయాత్ర ముగింపులో పాల్గొన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో సొరంగ నిర్మాణ ప్రాంతంలో ఎర్రజెండాలు పాతారు. ఆ తరువాత ప్రభుత్వం వద్ద వెలిగొండ ప్రాజెక్టు సొరంగాల విషయాన్ని ప్రస్తావించారు. ఆ ఉద్యమ ఫలితంగా ప్రభుత్వం రెండో సొరంగం మంజూరు చేసింది.

అరకొర కేటాయింపులేనా.?

(మొదటిపేజీ తరువాయి)

రూ.6 వేల కోట్లు ఖర్చు చేశారు. ఇంకా రూ.4 వేల కోట్ల వరకూ కేటాయించాలి. రెండేళ్లలో పూర్తిచేస్తామని చెప్పిన మంత్రులు ఇప్పుడు బడ్జెట్‌లో రూ.340 కోట్లు కేటాయించడం చూస్తే ఇది ఎలా పూర్తవుతుందన్నదే ప్రశ్న. నిర్వాసితులకు ప్యాకేజీలకు రూ.వెయ్యి కోట్లకు పైగానే కావాలి. ఇంకా పెండింగ్ బిల్లులున్నాయి. వెలిగొండకు కేటాయింపులు ఆందోళనగానే ఉన్నాయి. నిర్వాసితుల్లోనూ ఇదే పరిస్థితి. గుండ్లకమ్మకు రూ.13 కోట్ల వరకూ కేటాయించారు. దీని గేట్లు అన్నీ దెబ్బతిన్నాయి. రెండు, మూడు గేట్లు పూర్తిగా పోయాయి. మరమ్మతులకు నిధులు కావాలి. కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయి. ఇక బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి పయ్యావుల జిల్లాలోని వెలుగొండ ప్రాజెక్టును ప్రాధాన్యత అంశంగా తీసుకుంటున్నట్లు చెప్పారు. దీన్ని పూర్తిచేస్తామని ప్రకటించారు. అద్దంకి నియోజకవర్గంలోని భవనాశి చెరువు అభివృద్ధిని కొత్తగా చేపట్టాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. శింగరకొండ వద్ద ఉన్న చెరువును రిజర్వాయర్‌గా చేయాలని ఎప్పటి నుంచో ఉంది. దీనికి నిధులు కేటాయించి అభివృద్ధి చేసే పనులే అరకొరగా ఉన్నాయి. ఈ సారి బడ్జెట్‌లో దీన్ని ప్రత్యేకంగా ప్రస్తావించడం వెనుక మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రయత్నాలు ఉన్నట్లు తెలుస్తోంది.

'అభయ'తో మహిళలకు భద్రత

ఎస్ఐ చౌడయ్య

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలో మహిళలు, చిన్నారులు, విద్యార్థినుల రక్షణకు పోలీస్ శాఖ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు ఎస్ఐ పి.చౌడయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గతంలో దిశ యాప్, దిశ పోలీస్ స్టేషన్ తరహాలోనే నేడు అభయ యాప్‌ను రూపొందించి, పక్కాగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ చొరవ, ప్రత్యేక శ్రద్ధతో మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో మహిళలు, విద్యార్థినులు, చిన్నారులపై అఘాయిత్యాలు, ఆకతాయిల వేధింపులు పెరిగిపోతోన్న తరుణంలో అభయ అండగా నిలుస్తోందన్నారు. మహిళలు, విద్యార్థినులకు ఆపద వస్తే అభయ యాప్ లేదా డయల్ 112కు ఫోన్ చేస్తే 10 నిమిషాల్లోనే బాధితులకు రక్షణగా నిలిచేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్టవేసేందుకు, మహిళల్లో ధైర్యాన్ని నింపేందుకు ఆవగాహన కల్పిస్తున్నామన్నారు. ముఖ్యంగా బస్టాండ్, కళాశాలలు, పాఠశాలలు, రద్దీ ప్రాంతాల్లో మహిళలకు రక్షణగా నిలుస్తున్నట్లు తెలిపారు. మహిళలపై నేరాలకు పాల్పడితే సహించబోమని హెచ్చరించారు. ఆకతాయిలు ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లు ఫిర్యాదు చేస్తే సంబంధిత వ్యక్తులపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు.

నిరుద్యోగ యువతకు నిరాశే..

(మొదటిపేజీ తరువాయి)

జరిగే ప్రజాపోరులో భాగంగా పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఉప్పరపాలెం ప్రాంతంలో కరపత్రాలు పంపిణీ చేశారు. గంగయ్య మాట్లాడుతూ గత నెల రోజులుగా కూరగాయలు, నిత్యావసర సరుకులు ధరలు పెరిగిపోయాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల అదుపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారులు, దళితులపై అత్యాచారాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వానికి భిన్నమైన పాలన అందిస్తామని ఇచ్చిన హామీలు వాగ్దానాలు అమల్లోకి రాలేదన్నారు. రాష్ట్రంలో ఇసుక, మద్యం మాఫియా చెలరేగిపోతున్నాయన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమంటూనే ట్రూఅప్ ఛార్జీల పేరుతో రూ.20 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణపై రాష్ట్ర ప్రభుత్వం నాన్చుడువైఖరి రాష్ట్ర అభివద్ధికి విఘాతం కలిగిస్తోందన్నారు. తక్షణమే కార్మిక సంఘాలను పిలిచి.. చర్చించి కేంద్ర ప్రభుత్వం కుట్రలను తిప్పికొట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సర్వం కోల్పోతున్న నిర్వాసితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసం, పరిహారం కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉందన్నారు. దేశవ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ప్రజా పోరు కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.కొండయ్య, కె.శరత్, కె.నాగేశ్వరరావు, రంగారెడ్డి, సుభాని, రాజు, వెంకారెడ్డి పాల్గొన్నారు.

ప్రేమ పేరుతో మోసం చేశాడని..

(మొదటిపేజీ తరువాయి)

ఫిర్యాదు చేసింది. దీంతో విషయం తెలుసుకున్న సదరు యువతి తను మోసపోయినట్లు గుర్తించింది. తనను రెండేళ్లుగా ప్రేమ పేరుతో మోసం చేయడమే కాకుండా పెళ్లయిన విషయం కూడా మత్తయ్య దాచడం ఆమెను కలచివేసింది. దీంతో ఎస్పీ కార్యాలయానికి వచ్చి గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదు చేసింది. అనంతరం అక్కడి నుంచి బయటకు వచ్చిన ఆమె తనకు జరిగిన అన్యాయంపై తీవ్రంగా మనస్తాపానికి గురై.. తన వెంట తెచ్చుకున్న పెట్రోలును సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో శరీరంపై పోసుకొని నిప్పంటించుకుంది. తీవ్రంగా గాయాలపాలైంది. ఈమెను పోలీసులు రిమ్స్ (జిజిహెచ్)లో చేర్పించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగానే ఉందని పోలీసులు తెలిపారు. తాలూకా పోలీసులు ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

కొరిటిపాడు బ్రాంచి-03141,
హరిహర మహల్ ఎదురు, కొరిటిపాడు,
గుంటూరు 522007
ఫోన్ నెం. 0863-2251683,9324988341

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొరెటిపాడు బ్రాంచి (పూర్వపు ఆంధ్రాబ్యాంక్), హరిహర మహల్ ఎదురు, కొరెటిపాడు, గుంటూరు-522007 యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12) కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : శ్రీ వెన్నపూస బాపిరెడ్డి,** తండ్రి : కొటిరెడ్డి & శ్రీమతి వెన్నపూస వాసవి, భర్త: బాపిరెడ్డి, ఇద్దరు కి ఆర్/ఓ డి.నెం. 1-572, కొత్తపాలెం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా-523247 గారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 55,25,331.94/- (అక్షరాలా యాభై ఐదు లక్షల ఇరవై ఐదు వేల మూడు వందల ముప్పై ఒక్క రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఇతర ఖర్చులు కలుపుకొని నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా **తేది.** 03-07-2024న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ నందలి **తేది.** 06-11-2024 న దిగున పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొరెటిపాడు బ్రాంచి వారికి చెల్లించవలసిన బకాయి **రూ.** 57,11,087.94/- **(అక్షరాలా యాభై ఏడు లక్షల పదకొండు వేల ఎనభై ఏడు రూపాయల తొంభై నాలుగు** పైసలు మాత్రమే) + ది. 04-11-2024 నుండి ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుందునని ఇందు మూలమూగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ ఎ :

గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ జిల్లా, మంగళగిరి మండలం, కాజా గ్రామం, కాజా గ్రామ పంచాయితీ లిమిట్స్ లే అవుట్ ప్రకారం ఆర్ఎల్‌పి నెం. 73/2013/జియన్‌టి వి.జి.టి.యమ్ వుడాచే ఆమోదిచబడింది. డి.నెం. 139/1ఎ వద్ద మొత్తం 1354 చ॥గ॥లు లేదా 1132.12 చ॥మీ॥లు విస్తీర్ణంలోని ఆస్తికి చెందిన ప్లాట్ నెం.లు 16 & 17. **(డాక్యుమెంట్ ప్రకారం) హద్దులు : తూర్పు** : ప్లాట్ నెం. 15-100'-9", పడమర : ప్లాట్ నెం. 18-102'-6", **ఉత్తరం** : ప్లాట్ నెం. 22 & 23-120'-0", **దక్షిణం** : 30" వెడల్పు రోడ్డు-120'-0".

షెడ్యూల్ బి :

" శ్రీ సాయి సన్నిధి" లోని మొదటి అంతస్తులో నెం. 201 వద్ద ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ వద్ద మొత్తం 1354 చ॥గ॥లు విస్తీర్ణంలోని (షెడ్యూల్ ఎ ఆస్తి) అవిభక్త వాటా మరియు పేర్కొనబడని వాటా 72.33 చ॥గ॥లు మరియు 60.47 చ॥మీ॥లు విస్తీర్ణమునకు చెందిన స్థలము. **(డాక్యుమెంట్ ప్రకారం) హద్దులు : తూర్పు** : కామన్ కారిడార్, మెట్లు మరియు శూన్యాకాశము; **పడమర** : శూన్యాకాశము; **ఉత్తరం** : శూన్యాకాశము & లిఫ్ట్; **దక్షిణం** : శూన్యాకాశము;

పైన తెలిపిన నాలుగు సరిహద్దుల్లో 1565 చ॥అ॥లు విస్తీర్ణంలో ఏరియా ఫ్లాట్ (ప్లింత్ ఏరియా 1252 చ॥అ॥లు మరియు 313 చ॥అ॥లు కామన్ ఏరియాతో కలిపి స్టిల్ట్ ఏరియాలో పార్కింగ్ ఏరియాతో సాధారణ (ప్రాంతం) కామన్ సౌకర్యాలు మరియు కామన్ పాసేజీలు ప్రకారం : సేల్ డీడ్ నెం. 4047/ 2016.

తేది : **06-11-2024**
స్థలం : గుంటూరు

అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన నలమలపు వెంకటేశ్వరరెడ్డి, తండ్రి చెంచిరెడ్డి, ఒంగోలు, నిర్మల్ నగర్ నివాసి ఇచ్చిన వివరముల మేరకు యావన్మందికి తెలియజేయనది ఏమనగా.

మా క్లయింటుకు ఒంగోలు SBI ప్రధాన శాఖలో Ac/No. 10957456904 అను అకౌంట్ కలదు. తేది: 06-11-2024న చెక్కు నంబర్లు 949158, 949159, 949162, 949163, 949164, 949167 అను ఖాళీ చెక్కులపై సంతకములు చేసి మా క్లయింటు ఒక కవరులో పెట్టుకొని మోటారు సైకిల్ Zip బ్యాగులో పెట్టి మధ్యాహ్నం 12-00 గంటలకు తన యింటి నుండి బయలుదేరి మీ బ్యాంకు వద్దకు వచ్చి చూచుకొనగా చెక్కులు ఉంచిన కవరు మార్గమధ్యంలో పడిపోయినట్లుగా గుర్తించినాడు. మా క్లయింటు ఎంత వెతికిననూ దొరకలేదు. పై తెలిపిన చెక్కులు మా క్లయింటు ఎవరికి యిచ్చి ఉండలేదు. ఎవరైనా సదరు చెక్కులు దొరికిన యెడల మా క్లయింటుకు అందజేయవలసినది. అట్లు కాక ఎవరైనా పై తెలిపిన చెక్కులు ఉపయోగించిన యెడల మా క్లయింటు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనునని యిందుమూలంగా తెలియజేయుచున్నాము.

Ongole
10/11/2024

ఐ. మల్లిఖార్జునరెడ్డి,
ఐ. ఇన్దిర
న్యాయవాదులు, ఒంగోలు, సెల్: **9849147552**

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 95/2023

బిట్వీన్
పోలకమ్మ ప్రభుదాస్ రెడ్డి .... వాది
వర్సెస్
కొణిదెన మహాలక్ష్మి రెడ్డి ..... ప్రతివాది

టు
కొణిదెన మహాలక్ష్మి రెడ్డి, తండ్రి కోటిరెడ్డి
హిందూ, ప్రైవేట్ ఎంప్లాయ్, నివాసం కలవకూరు గ్రామం, అద్దంకి మండలం బాపట్ల జిల్లా

పై దావా లో మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినప్పటికిని మీరు వాటిని తీసుకొనక ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పి పంపుచు న్నందువలన కోర్టు వారు మీ హాజరు నిమిత్తము పై దావాను తేదీ: 19-11-2024కు వాయిదా ఈ ప్రకటన ద్వారా వేశారు. కావున మీరు పై తేదీన పైకోర్టు వారి ఎదుట ఉదయం గం.10:30ని. లకు స్వయంగా గాని వకీలు ద్వారా గానీ హాజరయి పైదావాలో మీఆక్షేపణలు తెలుపుకునేది. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమందు తీర్మానించెదరని తెలుసుకునేది

// శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా తేదీ : 19-11-2024

పూనాటి రామయ్య బి.ఏ.,బి.యల్.,
వాది తరుపున న్యాయవాది.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెంబర్:61/2023

ఇన్

ఓ.ఎస్. నెంబర్:18/2020

కొమ్మినేని నరసింహారావు ... పిటీషనర్ /డిహెచ్ఆర్
వర్సెస్
గరికముక్కల విజయచంద్ర కుమార్
... రెస్పాండెంట్ / జెడిఆర్

టు,
గరికముక్కల విజయ చంద్ర కుమార్,
తండ్రి వెంకటేశ్వర్లు, వయసు 54. హిందూ,
వ్యాపారం,R/o డోర్ నెంబర్:8-95, జిఎన్‌టి రోడ్డు,
త్రోవగుంట గ్రామం, ఒంగోలు రూరల్ మండలం,
ప్రకాశం జిల్లా.

నోటీసు

పై నెంబర్ దావా తేదీ : 04-12-2024దిన మీ నోటీసు కొరకు వాయిదా ఉన్నది. కావున పై నెంబరు పిటిషన్ మరియు దావా యందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యడల తే: 04-12-2024దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తరువుల మేరకు //

తేది :10-11-2024

వాయిదా తేదీ : 04-12-2024 ఇట్లు

ఎస్.ఎం బాషా,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :**9949435269.**

చేపల చెరువు బహిరంగ వేలం ప్రకటన

గ్రామపంచాయతీ కార్యాలయము - పిచికల గుడిపాడు

బాపట్ల జిల్లా, కొరిశపాడు మండలం, పిచికల గుడిపాడు గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెం 223లో గల య. 25.58 సెంట్ల చెరువులో చేప పిల్లలు వేసి పెంచి పట్టు కొనుటకు హక్కును 2024-2025 మరియు 2025-2026 రెండు సంవత్సరముల కాలమునకు అనగా (1434మరియు 1435 ఫసలీ) 01-07-2024 నుండి 30-06-2026 వరకు శ్రీయుత డివిజనల్ పంచాయతీ అధికారి,చీరాల డివిజన్, బాపట్ల జిల్లా వారి ఉత్తర్వులు ఆర్.ఓ.సినెం:19/1P/2024 తేది 08/11/2024 ప్రకారం తేది 20-11-2024 మధ్యాహ్నం గం 3:00 ని.లకు పిచికల గుడిపాడు గ్రామ సచివాలయంలో బహిరంగ వేలము నిర్వహించబడును.

షరతులు : 1.పాటలో పాల్గొను వారు ధరావత్తు లేదా డిపాజిట్ రు 50,000 చెల్లించి పాటలో పాల్గొనవలెను. లేదా ఏదేని బ్యాంకు నుండి పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ - పిచికల గుడిపాడు పేరు మీద డీడీ తీసి జతపరచవలెను.

2. ప్రభుత్వ మద్దతు ధర 2,64,000/- రూపాయలు చెరువు కాల పరిమితి 2024 -2025 మరియు 2025-2026 వరకు అనగా రెండు సంవత్సరాలు(1434మరియు 1435 ఫసలీ లకు మాత్రమే.)

3.బహిరంగ వేలంలో పాల్గొను వారు 20/11/2024 తేది న డిపాజిట్లను ఉదయం గం 10:00 నుండి గం. 1:00 ని. వరకు మాత్రమే తీసుకోబడును. మధ్యాహ్నం గం 3 గంటల నుండి బహిరంగ వేలము జరుపబడును.

4.పాట పాడిన వారు పాట మొత్తములో సగం ను నగదు లేదా డిడి అదే రోజు సాయంత్రం గం.5 ల లోపు చెల్లించవలెను.

5.పాటను వాయిదా వేయుటకు లేదా రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

షరతులు వర్తిస్తాయి

పూర్తి వివరములకు ఆఫీసు పని వేళల యందు గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించగలరు.

శ్రీమతి తాడి ఆదిలక్ష్మి కృష్ణమూర్తి, సర్పంచ్
గ్రామ పంచాయతీ- పిచికల గుడిపాడు
సెల్ :**99487 95372**

A.అజయ్ బాబు, పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ- పిచికల గుడిపాడు
సెల్ :**8184899690**

కుటుంబ కలహాలతో కానిస్టేబుల్ ఆత్మహత్య

ప్రజాశక్తి -మార్కాపురం రూరల్

కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ కానిస్టేబుల్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మండల పరిధిలోని కొట్టాలపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. కొట్టాలపల్లి గ్రామానికి చెందిన వేముల మస్తాన్ మార్కాపురం డిఎస్‌పి కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. రోజూ లాగే ఆదివారం పనులు ముగించుకొని ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో భార్యాభర్తల మధ్య స్వల్పఘర్షణ చోటు చేసుంది. దీంతో మస్తాన్ తన భార్య, ముగ్గురు పిల్లలను సోదరుడికి ఇంటికి పంపాడు. అనంతరం ఇంటిలోని ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చారు. ఎంతకీ తలుపు తీయలేదు. దీంతో అనుమానం వచ్చిన ఇంటి తలుపులు పగులగొట్టి చూడాగా మనస్తాన్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న మార్కాపురం డిఎస్‌పి యు.నాగరాజు, సిఐ సుబ్బారావు, పట్టణ, గ్రామీణ పోలీస్ స్టేషన్ల ఎస్‌ఐలు సైదా బాబు, అంకమ్మరావు, రాజమోహన్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మస్తాన్ మతదేహాన్ని నివాళులర్పించారు. మతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ అంకమ్మరావు తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టమ్ నిమిత్తం మార్కాపురం సర్వజన ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మస్తాన్(ఫైల్)

ఆత్మహత్య చేసుకున్న కానిస్టేబుల్ మస్తాన్

మట్టి ఖర్చులకు రూ.15 వేల నగదు అందజేత

మృతుడు వేముల మస్తాన్ మృతదేహాన్ని సిఐ సుబ్బారావు, పట్టణ, గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐలు సైదుబాబు, డాక్టర్ రాజు మోహన్, అంకమ్మరావు, పోలీస్ సిబ్బంది సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారావు మాట్లాడుతూ ఎస్‌పి దామోదర్ ఆదేశాల మేరకు మస్తాన్ కుటుంబ సభ్యులకు రూ.1.5 లక్షల చెక్కు, మట్టి ఖర్చుల నిమిత్తం రూ.15వేల నగదు అందజేసినట్లు తెలిపారు.

ఆత్మహత్యకు పాల్పడిన వల్లూరయ్య

ఉరేసుకొని వ్యక్తికి ఆత్మహత్య

ప్రజాశక్తి-టంగుటూరు

కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మండల పరిధిలోని కొణిజేడు గ్రామంలో చోటు చేసుకుంది.అందిన వివరాల ప్రకారం.. కొణిచేడు గ్రామానికి చెందిన చినకత్తుల వల్లూరయ్య (38) ఇంటిపై కప్పుకు ఉన్న రాడ్డు కు చీరతో ఉరేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. మృతుడి భార్య అంకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నాగమల్లీశ్వరరావు తెలిపారు. మృతుడి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

ముప్పవరంలో గ్రామసభ

ప్రజాశక్తి-కొండపి

భూముల రీసర్వేలోని సమస్యలను గ్రామసభల ద్వారా పరిష్కరిస్తున్నట్లు తహశీల్దారు మురళి తెలిపారు. మండలం పరిధిలోని ముప్పవరంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు భూ సమస్యలపై అర్జీలు అందజేశారు. విస్తీర్ణంలో తేడాలు , భూమి యాజమాన్య హక్కులు నమోదు కాకపోవడం, జాయింట్ పట్టాలు తదితర అంశాలపై అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు కాశయ్య , మండల సర్వేర్ ఫయాజ్ , ఆర్‌ఐ శ్రీనివాసులు, విఆర్‌ఒలు, గ్రామ సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

ఇఒఆర్‌డికి కౌంటర్ సంతకం

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ సర్పంచి తాటిపర్తి వనజా చెక్కు పవర్‌లో ఇఒఆర్‌డిఒ కౌంటర్ సంతకం పెట్టేలా జిల్లా పంచాయతీ అధికారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశాడు. జనసేన మండలం అధ్యక్షుడు అయినా బత్తిన రాజేష్ గ్రామపంచాయతీలో అవినీతి, అక్రమాలు జరిగినట్లు గతంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు అవినీతి, అక్రమాలపై విచారణ జరిపారు. సర్పంచి చెక్‌పవర్‌లో కౌంటర్ సంతకం మరొక అధికారి పెట్టే విధంగా ఉత్తర్వులు ఇచ్చారు. అయితే ఆ ఉత్తర్వులు ఇప్పటి వరకూ అమలు కాలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా మాట్లాడి పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారని . కౌంటర్ సంతకం విషయం తేల్చాలని కోరారు. ఈ నేపథ్యంలో ఇఒఆర్‌డి సుధాకర్‌రావు కౌంటర్ సంతకం పెట్టేలా ఉత్తర్వులు ఇచ్చారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుపై శిక్షణ

ప్రజాశక్తి-టంగుటూరు : మండల పరిధిలోని టంగుటూరు, వెలగపూడి గ్రామాల్లో పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు శిక్షణా కార్యక్రమం ఎఒ స్వర్ణలత అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ రైతులు పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయంగా మినుము, శనగ పంటలు సాగు చేసుకోవాలన్నారు. మినుము, శనగ పంటలు సాగు చేసే రైతులు విత్తనం విత్తే నాటి నుంచి పంట కోసే వరకూ సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మేలైన విత్తనం ఎంపిక, విత్తన శుద్ధి, సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారుఈ కార్యక్రంలో గ్రామ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు శృతి , లింగారావు కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బంగారు బాబును సన్మానిస్తున్న డిఎస్‌పి శ్రీనివాసరావు

బంగారుబాబుకు సన్మానం

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండకు చెందిన యువనేస్తం ఫౌండేషన్ చైర్మన్ అంకెపల్లి బంగారు బాబును ఒంగోలు డిఎస్‌పి రాయపాటి శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. అంకేపల్లి బంగారు బాబు సేవలను గుర్తించిన డిఎస్‌పి సోమవారం బంగారు బాబును తన కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు. బంగారు బాబు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసున్నారు. ఇలాంటి జీవిత కాలం చేయాలని, ఆ సేవలకు తాము అండగా ఉంటామని డిఎస్‌పి తెలిపారు. అనంతరం బంగారు బాబును ఘనంగా సత్కరించారు. సిఐటు సిఐలు మేడా శ్రీనివాసరావు, సిహెచ్.హాజరత్తయ్య, ఎస్‌ఐ నాగ మల్లేశ్వరరావు తదితరులు ఉన్నారు.

రేడియం బోర్డులు ఏర్పాటు చేస్తున్న పోలీసు సిబ్బంది

రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి : ఎస్‌ఐ

ప్రజాశక్తి-మద్దిపాడు

ప్రయాణికులు రోడ్డు దాటేటప్పుడు తప్పనిసరిగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్‌ఐ శివరామయ్య తెలిపారు. మండల పరిధిలోని సీతారాంపురం కోష్టాలు సెంటర్ వద్ద జాతీయ రహదారిపై రేడియో స్టిక్కర్‌తో కూడిన స్టాఫ్‌బోర్డ్స్‌ను సోమవారం రాత్రి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాల నివారించ వచ్చునని తెలిపారు. తప్పని సరిగా రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. ప్రమాదాలను నివారించేందుకే స్టాఫ్‌బోర్డ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి- కొత్తపట్నం

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిర్భావించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 7 నుంచి 14 వరకూ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. సోమవారం జాతీయ విద్యా దినోత్సవం (మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి) సందర్భంగా కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన విద్యాభివద్ధికి చేసిన సేవలను వక్తలు కొనియాడారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన. వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు ఉపాధ్యాయుడు జిలాని చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ నేతాజీ మరియు అంబేద్కర్ గ్రూప్, గైడ్స్ విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. వారోత్సవాల్లో భాగంగా స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా పల్లెపాలెం వద్ద బీచ్ క్లీనింగ్, సముద్ర తీర ప్రాంత శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు స్వచ్ఛ భారత్ మిషన్ పంపిన ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత్ స్కౌట్స్ ఏగైడ్స్ డిస్టిక్ ట్రైనింగ్ కమిషనర్ కొణిజేటి వెంకట శేషారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మన్నం శ్రీదే , స్టాఫ్ అండ్ సెక్రటరీ కె.హరిబాబు, ఎస్‌కె. జిలాని బాషా, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కోశాధికారి పర్రె వెంకట్రావు, గైడ్స్ కెప్టెన్ పద్మశ్రీ, రమేష్, నేతాజీ మరియు అంబేద్కర్ మరియు సావిత్రిబాయి పూలే స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

సంగమేశ్వర ఆలయానికి పోటెత్తిన జనం

ప్రజాశక్తి-పొన్నలూరు

కార్తీక సోమవారం సందర్భంగా మండల పరిధిలోని చెన్నిపాడు సంగమేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిమిత్తం మర్రిపూడి మండలం అయ్యప్పరాజు పాలెం గ్రామానికి కొత్తపల్లి దత్తాత్రేయ, కొత్తపల్లి వేణుగోపాల్ ఆరు టిక్కిల బియ్యాన్ని అందజేశారు. దాతలకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

ప్రజాశక్తి-కొత్తపట్నం

దేశంలో అనేక విద్యా సంస్కరణలు తీసుకొచ్చిన మొదటి వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని ప్రధానోపాధ్యాయురాలు ఎం. శ్రీదేవి తెలిపారు. జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకొని మౌలానా అబుల్ కలాంఆజాద్ 137వ జయంతి కొత్తపట్నం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయు రాలు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి, విద్యావేత్త, బహుభాషా కోవిదుడు అజాద్ అని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా స్వచ్ఛసేవలో లో పాల్గొన్న స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ రమేష్ బాబు, ఆంగ్ల ఉపాధ్యాయుడు జిలానిబాషా,స్టాఫ్ సెక్రటరీ హరిబాబు, స్కౌట్స్ అండ్ గైడ్స్‌ఉపాధ్యాయులు వెంకట్రావు ,శేషారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న విద్యార్థులు

ప్రజారంజక బడ్జెట్ : ఏలూరి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఏలూరి సాంబశివరావు

కూటమి ప్రభుత్వం ప్రజారంజక బడ్జెట్ ప్రవేశ పెట్టిందని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు అన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉందని అన్నారు. గత ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేసి వ్యవస్థలను ధ్వంసం చేశారని ఆరోపించారు. ఒక వ్యక్తి కోసం నిరంకుశ పాలన చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వైసీపీ దుర్వినియోగం చేసిందని అన్నారు. గత వైసీపీ సర్కారు రూ.1.35లక్షల కోట్లు బకాయిలు పెట్టిందని చెప్పారు. ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను పట్టా లెక్కించడం చంద్రబాబుకే సాధ్యమని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. ఎన్నికల హామీల అమలుకు అద్దం పట్టే బడ్జెట్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమం మేళవింపుకు ప్రతిబింబం కూటమి ప్రభుత్వ బడ్జెట్ అన్నారు. సిఎం చంద్రబాబు ఆలోచనల మేరకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అద్భుతమైన బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు.

మాట్లాడుతున్న ఎక్సైజ్ సిఐ మార్టూరి శ్రీరామ్ ప్రసాద్

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - నగరం

మండలంలోని 12ప్రైవేటు మద్యం దుకాణాల లీజుదారులతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ మార్టురి శ్రీరామ్ ప్రసాద్ సోమవారం సమావేశం నిర్వహించారు. ఎక్సైజ్ నిబంధనలు తప్పక పాటించాలని, మద్యం దుకాణాల సమయపాలన పాటించాలని సూచించారు. ఎంఆర్‌పి ధరలకే అమ్మాలని చెప్పారు. బెల్ట్ షాపులు ప్రోత్సాహించడం, బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేయడం తెలిస్తే చట్టపరమైన చర్యలు ఉటాయని హెచ్చరించారు. ప్రతి షాపులో ఎంఆర్‌పి రేట్లకు మద్యం అమ్మబడునని, 21ఏళ్లు నిండిన వారికే మద్యం అమ్మబడునని బోర్డు ఏర్పాటు చేయాలని చెప్పారు. పాపులర్ బ్రాండ్స్ ఎంఆర్‌పి రెట్ల పట్టిక షాపు నందు విధిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఎస్ఐ మట్లాడుతూ నాటు సారా తయారీదారులకు నల్ల బెల్లం అమ్మేవారి మిద ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. కల్లు దుకాణాలన్నిటిని పరిశిలిస్తామని తెలిపారు. సమావేశంలో స్టేషన్ పరిధిలోని లైసెన్సుదారులు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పంచాయితీ కార్యదర్శి బి రమేష్ బాబు

సేవలు సక్రమంగా అందించాలి

ప్రజాశక్తి - చీరాల

ప్రభుత్వం సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు సక్రమంగా అందించాలని కొత్తపేట పంచాయతీ కార్యదర్శి బి రమేష్ బాబు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో ఆయన సోమవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నూతనంగా సచివాలయాల్లో చేపట్టిన హౌస్ మ్యాపింగ్ సర్వేలను త్వరితగతిన పూర్తి చేసి నివేదిక అందించాలని అన్నారు. ప్రజలు పంచాయతీకి చెల్లించాల్సిన పనులు సకాలంలో చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల నుండి వస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు సచివాలయాల్లో పరిష్కార దిశగా సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ముఖ్యమైన సమస్యలేమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

విధుల్లోకి తీసుకోవాలని వీవోఏల నిరసన

- వెలుగు కార్యాలయం వద్ద డ్వాక్రా మహిళల ధర్నా
- ఎపిఎం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- తహశీల్దారుకు వినతి పత్రం అందజేసిన మహిళలు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలో అక్రమంగా తొలగించిన విఒఎలను, మండల సమైక్య అధ్యక్షురాలిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ స్త్రీశక్తి కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో విఒఎలు, డ్వాక్రా మహిళలు సోమవారం ధర్నా నిర్వహించారు. తొలగించిన వారిని విధుల్లోకి తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని మహిళలు హెచ్చరించారు. ధర్నాను ఉద్దేశించి సిపిఎం జిల్లా నాయకులు రాయిని వినోద్ బాబు మాట్లాడుతూ అధికారం వచ్చిందనే అహంకారంతో అప్పటి వరకు కష్టపడి పనిచేస్తున్న వారిని తొలగించటం అన్యాయమని అన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా సిబ్బందిని తొలగించడం సరైన పద్ధతిని ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. అధికారులు వాళ్ల క్రింద పని చేసే వారి పనితీరు ఆధారంగా చూడాలని, రాజకీయ నాయకులు ఏది చెబితే అది విని, ఏదంటే అది చేయకూడదని అన్నారు. డ్వాక్రా మహిళలంతా ఐక్యంగా నిలిచి విఒఎలకు న్యాయం జరిగే వరకూ అండగా నిలబడాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ మండలంలో ఎప్పుడు ఇలాంటి పరిస్థితి లేదని అన్నారు. కొత్త పరిస్థితులను అధికారులు తీసుకొచ్చారని అన్నారు. దీనికి వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత విఒఎలపై ఉందని అన్నారు. డ్వాక్రా సంఘాల తీర్మానం లేకుండానే విఒఎలను తొలగించడం అన్యాయమని అన్నారు. రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగి ఎపిఎం సమస్యలు తీసుకొచ్చాడని అన్నారు. ఈ సమస్య పరిష్కారం అయ్యేవరకు వెనకడుగు వేసే ప్రశ్న లేదన్నారు. తీసివేసిన విఒఎలకు అండగా నిలబడిందన్న కక్షతో మండల సమైక్య అధ్యక్షురాలు నాగలక్ష్మిని కూడా తొలగించడం పెద్ద నేరమని అన్నారు. వెంటనే విఒఎలను, మండల సమైక్య అధ్యక్షురాలిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు. విఒఎల సంఘం నాయకురాలు బండి సావిత్రి దేవి మాట్లాడుతూ 15ఏళ్లుగా తము విఒఎలుగా పనిచేస్తున్నామని అన్నారు. ఏ ప్రభుత్వం, ఏ నాయకుడు, ఏ అధికారి చేయని పనిని ఇప్పుడు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో కష్టపడి డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి వారికి రుణాలు ఇప్పించి వారి చేత సక్రమంగా రికవరీలు చేయించి సంఘాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో తమను తీసివేయటం దుర్మార్గమని అన్నారు. అక్రమంగా మండలంలో 18 మంది విఒఎలను తొలగించిన ఎపిఎంపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అర్ధరాత్రి సీసీలు, నాయకులను వెంటపెట్టుకొని డ్వాక్రా మహిళల ఇళ్ల దగ్గరికి వచ్చి భయపెడుతున్నారని అన్నారు. దీంతో మహిళలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఎంత భయపెట్టినా, ఎంత ఇబ్బంది పెట్టినా సమస్య పరిష్కారమయ్యే వరకు ఆగేది లేదని అన్నారు. పోరాటాన్ని కొనసాగిస్తామని చెప్పారు. సిఐటియు మండల కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి, డ్వాక్రా నాయకురాలు గోనుగుంట్ల అంజలి మాట్లాడారు. అనంతరం తహశీల్దారు సింగారావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు రాయిని కృష్ణకుమారి, ఆదుం సాహెబ్, ప్రజా కళాకారుడు నందవరపు జాన్ సాహెబ్, మండల సమైక్య అధ్యక్షులు బాచిన నాగలక్ష్మి, తొలగించిన విఒఎలు హేమలత, మీరాబి, కొండమూరు గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు నాగలక్ష్మి, పలువురు డ్వాక్రా గ్రూపుల మహిళలు పాల్గొన్నారు.

తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న డ్వాక్రా మహిళలు

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు రాయిని వినోద్ బాబు

వెలుగు కార్యాలయం ముందే విఒఎల నిద్ర

తమను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విఒఎలు సోమవారం రాత్రి స్థానిక వెలుగు కార్యాలయం ముందు నిద్రించి నిరసన వ్యక్తం చేశారు. తమను రాజకీయ ఒత్తిళ్లకు లొంగి అక్రమంగా బాధ్యతల నుంచి తొలగించారని పేర్కొన్నారు. తమకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం నుండి నిరసన చేపట్టారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ విజయం సాధించే వరకు విఒఎలు పోరాటం కొనసాగించాలని సూచించారు. అనంతరం భోజనాలు చేసి నిద్రించారు. కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు బాచిన నాగలక్ష్మి, సిఐటియు బాధ్యురాలు, విఒఎ బండి సావిత్రి దేవి, విఒఎలు ఇమాంబి, హేమలత, అంజలి పాల్గొన్నారు.

రాజకీయ వేధింపులు ఆపాలని వినతి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

వెలుగు విఒఎలపై రాజకీయ వేధింపులు ఆపాలని కోరుతూ ప్రజావిజ్ఞప్తుల కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, విఒఎలు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. మూడేళ్ల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని కోరారు. వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని అన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఎపి వెలుగు విఒఎ ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ జె వెంకట మురళికి సిఐటియు జిల్లా నాయకులు కె శరత్, విఒఎ నాయకులు వినతి పత్రం అందజేశారు. తాము అధికారంలోకి వస్తే కాల పరిమితి సర్కులర్ రద్దు చేస్తామని వివఒల పోరాట సందర్భంగా సిఎం చంద్రబాబు, లోకేష్ ఇచ్చిన హామీని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా చేసిన ఆందోళనలో చంద్రబాబు నాయుడు, లోకేష్, వర్ల రామయ్య విఒఎల పోరాట శిభిరాల వద్దకు వచ్చి హామీ ఇచ్చారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విఒఎలను రాజకీయ వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. అక్రమంగా తొలగిస్తున్నారని పేర్కొన్నారు. తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. మహిళా మార్టులను రద్దు చేయాలని, పొదుపు మహిళల వద్ద డబ్బు వసూళ్లు ఆపాలని, బలవంతపు కొనుగోళ్ళు ఆపాలని కోరారు. నాలుగు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. కొంతమందిని అక్రమంగా తొలగించిన నేపథ్యంలో హైకోర్టును ఆశ్రయించగా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ కాపీని వినతి పత్రానికి జతచేసి కలెక్టర్‌కు ఇచ్చినట్లు సిఐటియు నాయకులు తెలిపారు.

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న మహిళలు

అత్యుత్తమ వైద్య సేవలకే సీఎంఆర్ఎఫ్

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

పేదలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అర్హులైన ప్రతి ఒక్కరికి సిఎంఆర్ఎఫ్ అందిస్తూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాటుపడుతున్నారని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మండలంలోని ఇసుకదర్శిలోని తన క్యాంపు కార్యాలయంలో వివిధ రకాల వ్యాధులతో బాధపడుతూ వైద్యం చేయించుకున్న 40మందికి రూ.35.41లక్షలు వైద్య ఖర్చుల నిమిత్తం ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు టిడిపి నాయకులు చెక్కులు అందజేశారు. కుటుంబానికి పెద్ద కొడుకుగా ఆదుకుంటానని చంద్రబాబు మాట ఇచ్చారని, ఆ మాట మేరకు నిస్సహాయ స్థితిలో వైద్యం చేయించుకోలేని పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎల్ఓసిలు (లెటర్ ఆఫ్ క్రెడిట్), వైద్యం చేయించుకున్న పేదలకు సీఎంఆర్ఎఫ్ అందిస్తున్నారని తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటూ పేదల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు సిఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని అనేక కుటుంబాలకు ఆసరాగా సిఎంఆర్ఎఫ్ నిలుస్తుందని అన్నారు. ప్రజల కోసం ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎంఎల్ఎ ఏలూరి

క్రీడల్లో రాణింపుతో ఉద్యోగ అవకాశాలు

ప్రజాశక్తి - బాపట్ల

విద్యతోపాటు క్రీడల్లో రాణించి విద్యార్థులు ఉద్యోగ అవకాశాలకు అదనపు అర్హత సాధించాలని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. పిట్టలవానిపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో విజేతలకు ఆయన సోమవారం బహుమతులు అందజేశారు. విద్యార్థులు పాఠశాల దశ నుండే క్రీడల్లో రాణించాలని అన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగాలకు నేరుగా అర్హత సాధించాలని సూచించారు. తద్వారా నియోజకవర్గానికి, జిల్లాకు పేరు, ప్రఖ్యాతలు తెచ్చి పెట్టాలని అన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వంతోపాటు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో రాధాకృష్ణ రాజు, కిషోర్ రాజు, అధ్యాపకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలకు పతకాలు అందిస్తున్న నరేంద్ర వర్మ

సంక్షేమానికి భారీ కేటాయింపులు : ఆనందబాబు

ప్రజాశక్తి - వేమూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై శాసన సభ్యులు నక్కా ఆనందబాబు స్పందించారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు పథకానికి, నీటిపారుదలకు గత ప్రభుత్వం కంటే 2 రెట్ల అదనంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. చంద్రబాబు ఆలోచనల మేరకు ఆర్థిక మంత్రి పయ్యావుల అద్భుతమైన బడ్జెట్ ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.

ఎంఎల్ఎ ఆనందబాబు

'మిడ్ వెస్ట్' అక్రమ వ్యాపారాలపై విచారణ జరిపించాలి

సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు

ప్రజాశక్తి-చీమకుర్తి

నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా గ్రానైట్ వ్యాపారం నిర్వహిస్తున్న మిడ్‌వెస్ట్ గ్రానైట్ యాజమాన్యంపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు మరియు ది చీమకుర్తి ఏరియా గ్రానైట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు కాలం సుబ్బారావు డిమాండ్ చేశారు.మిడ్‌వెస్ట్ గ్రానైట్ కంపెనీకి సహకరించిన ఎపిఎం డిసి అధికారులను సస్పెండ్ చేసి విచారణ జరిపించాలని కోరారు. చీమకుర్తిలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కాలం సుబ్బారావు మాట్లాడారు. చీమకుర్తి మండలంలో గత 20 ఏళ్లుగా మిడ్‌వెస్ట్ గ్రానైట్ యాజమాన్యం ఎపిఎండిసి భూములలో క్వారీయింగ్ నిర్వహిస్తుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం అండతో ఇతర క్వారీలకు సబ్ లీజులకు ఇచ్చి ఇప్పటి వరకూ కార్వీయింగ్ చేసినట్లు తెలిపారు. లీజు స్థలానికి అదనంగా పర్మిషన్ లేకుండా ఇతర భూముల్లో కూడా అక్రమ క్వారీయింగ్ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వచ్చిన రాళ్లకు రాయల్టీ కట్టి ఎగుమతి చేయడం మరియు స్థానికంగా పాలిషింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాల్సిన నిబంధన ఒప్పందంలో ఉందన్నారు. అయినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవని తెలిపారు. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని నిబంధన ఉన్నా పట్టించుకోలేదని తెలిపారు. అధికారంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే దాన్ని అడ్డం పెట్టుకుని తమకున్న బంధుత్వాలను అడ్డం పెట్టుకుని అక్రమ వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం చేస్తున్నా ప్రభుత్వ పెద్దలు తమ వాటాలు పుచ్చుకొని చూస్తూ కూర్చున్నారని విమర్శించారు. వ్యాపారానికి ఆమోద ముద్ర వేస్తున్నట్లు తెలిపారు. రాయల్టీ కట్టించుకొని పర్మిట్లు ఇవ్వాల్సిన మైనింగ్ అధికారులు లంచాలకు అలవాటు పడి వాటి గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఫలితంగా ఎపిఎండిసి భూముల్లో మిడ్‌వెస్ట్ గ్రానైట్ వెలికి తీసిన మెటీరియల్ ఎక్కువ భాగం లాట్లు పేరుతో అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాల గురించి తెలిసినా ప్రభుత్వ అధికారులు, ఏపీ ఎండిసి అధికారులు నిమ్మకు నీరుఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్మికులను, ఉద్యోగులు కాకుండా కాంట్రాక్టు పేరుతో నియామకం జరిపి వారిచేత కట్టు బానిసల్లా పనిచేయిస్తున్నట్లు తెలిపారు. తమ దోపిడీకి అడ్డు లేదన్నట్లుగా అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్మికశాఖ అధికారులు, మైనింగ్ అధికారులు, సేఫ్టీ అధికారు లను ఏపీ ఎండిసి అధికారులు లోబరుచుకొని తమ దోపిడీ కొనసాగిస్తున్నా ప్రభుత్వ పెద్దలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. 2004 నుంచి 2024 వరకూ కొన్ని వందల కోట్లు ప్రభుత్వ ఆదాయానికి గండిపడినా నివారణ చర్యలు లేవని తెలిపారు. ఎపిఎండిసి భూముల్లో ఇప్పటివరకు 9 మంది కార్మికులు ప్రమాదవశాత్తు మతి చెందినట్లు తెలిపారు. 2023లో ఇద్దరు మత్యువాత పడితే వారిని గురించి ఎవరూ పట్టించుకోలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఎపి ఎండిసి అధికారులపై, మిడ్ వెస్ట్ గ్రానైట్ యాజమాన్యంపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దోచుకున్న ప్రభుత్వ ఆదాయాన్ని రికవరీ చేయాలని, లేని పక్షంలో ప్రజలతో కలిసి ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని కాలం సుబ్బారావు హెచ్చరించారు.

మాట్లాడుతున్న కాలం సుబ్బారావు

ఓటరు జాబితాను విడుదల చేస్తున్న తహశీల్దారు రవి

ఓటరు జాబితా విడుదల

ప్రజాశక్తి-శింగరాయకొండ

నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితాను తహశీల్దారు టి.రవి సోమవారం విడుదల చేశారు. నీటి సంఘాల ఎన్నికలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మండల పరిధిలోని కనుమళ్ల, కలికివాయి, సోమరాజుపల్లి, బింగినపల్లి, పాకల గ్రామపంచాయతీల్లో నీటి సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఓటరు జాబితాల్లో ఏమైనా ఏమైనా అభ్యంతరాలు ఉంటే రెండు రోజుల్లో తెలియజేయాలని తహశీల్దారు సూచించారు. బుధవారం ఫైనల్ జాబితా విడుదల చేస్తామని తహశీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఒ శ్రీనివాసరావు, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, విఆర్ఒ విజయ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ అనూష

కేన్సర్ వ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కొండపి

కేన్సర్ వ్యాధిని తొలిదశలో గుర్తించి వైద్యం పొందితే వ్యాధి నయమం అవుతుందని మండల పరిధిలోని పెట్లూరు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ అనూష తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కేన్సర్ వ్యాధి నివారణపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష మాట్లాడుతూ 35 సంవత్సరాలు దాటిన వారు ఎక్కువగా కేన్సర్ వ్యాధి బారిన పడుతున్నట్లు తెలిపారు. తొలి దశలోనే గుర్తించి సరైన వైద్యం తీసుకుంటే వ్యాధి నయమం అవుతుందన్నారు. సరైన ఆహారం తీసుకొని కేన్సర్ వ్యాధిని నియంత్రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ సురేఖ, అంగన్‌వాడీ సూపర్ వైజర్ విక్టోరియా రాణి , అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, ఎంఎల్ హెచ్‌సిలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

పథకాలు రైతులకు చేరాలి

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ సబ్ డివిజన్ పరిధిలోని శింగరాయ కొండ, జరుగుమల్లి, కొండపి, పొన్నలూరు మండలాల వ్యవసాయ శాఖ అకారులకు, వ్యవసాయ విస్తరణాధికారులకు, రైతు సేవా కేంద్ర సిబ్బందికి జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆర్కేవివై రాఫార్ పథకం 2024-25 కింద రబీ పంటల సాగదు చేపట్టాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మరియు ఆత్మ పీడీ ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయశాఖ ద్వారా అమలు అవుతున్న పథకాలు రైతులకు చేరవేయాలన్నారు. ప్రతీ రైతు సేవా కేంద్ర సిబ్బంది తమ గ్రామ పరిధిలో సాగు చేసే అన్ని పంటలపై సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగియుండి రైతులకు ఎప్పటికప్పుడు సాంకేతిక సలహాలు, సూచనలు అందిస్తూ రైతు అభ్యున్నతికి తోడ్పడాలన్నారు. ఇలాంటి శిక్షణల ద్వారా రైతు సేవా కేంద్ర సిబ్బంది తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఆత్మ డిపిడి ఎం.సుబ్రమణేశ్వరరావు మాట్లాడుతూ భూసార పరీక్షా ఫలితాలు రైతులకు తెలియచేయాలన్నారు. నేల ఆరోగ్యం, భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రీయ ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త రామ్మోహన్ మాట్లాడుతూ జీవన ఎరువులు, జీవ శిలీంద్ర నాసినులు, పంట దశలు, పురుగులు, తెగుళ్లు, పోషక లోపల మొబైల్ అప్లికేషన్, ఎన్‌పిఎస్ ఎస్ అప్లికేషన్ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. కందుకూరు సిటిఆర్ఐ కషి విజ్ఞాన కేంద్రం హెడ్ జి.ప్రసాద్‌బాబు మాట్లాడుతూ శనగ, పొగాకు పంటల్లో ఎరువులు యాజమాన్యం, తెగుళ్ల యాజమాన్యం గురించి వివవరించారు. సిటిఆర్ఐ కషి విజ్ఞాన కేంద్రం ఎస్ఎంఎస్ ఐ.వెంకటేష్ మాట్లాడుతూ వరి, కంది పంటలో పురుగులు, తెగుళ్ళ యాజమాన్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారులు ఎ.శైలజారాణి, వివి.శేషమ్మ, శింగరాయకొండ సబ్ డివిజన్ అధికారులు ఈతముక్కల నిర్మల కుమారి, ఎఒ సుధాకర్, నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు

ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శిద్దా వెంకటేశ్వర్లు వెంకటసుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించారు. ట్రస్టు ప్రతినిధి శిద్దా సుధాకర్ జయ భారతలక్ష్మి దంపతులు సోమవారం మధ్యాహ్న భోజనానిన ప్రారంభించారు. ఈ సందర్భంగా శిద్దా సుధాకర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా శిద్దా వెంకటేశ్వర్లు వెంకటసుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు పూర్తయ్యే వరకూ భోజనం సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొనిఉన్నత స్థాయికి చేరాలన్నారు ఈ సందర్భంగా శిద్దా సుధాకర్ దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్ది వెంకటరావు, నూకల సుబ్రమణ్యం, శ్రీనివాసమూర్తి, ఆలపాటి శ్రీనివాసరావు, చరువాది వెంకటప్రసాద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభిస్తున్న శిద్దా సుధాకర్ దంపతులు

విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్ఎం అనురాధ

విద్యార్థినులకు అభినందనలు

ప్రజాశక్తి-టంగుటూరు

ఈనెల తొమ్మిది ,పది తేదీల్లో ఏలూరు జిల్లా పెదవేగి మండలంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్-19 బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో ప్రకాశం జిల్లా జట్టు మూడో స్థానం సాధించింది. ప్రకాశం జిల్లా జట్టులో చిర్రికూరపాడు పాఠశాలకు చెందిన విదార్థినులు వి.చరిత, ఎ.హేమా ఇషిత, టి. లక్ష్మీ జాహ్నవి, ఎం.మన్విత,కె. సాయిరూప, ఎస్. భాను పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా జట్టు తొలుత విజయనగరం, చిత్తూరు జట్లపై విజయం సాధించి క్వార్టర్ ఫైనల్ చేరింది. అనంతరం శ్రీకాకుళంపై గెలిచి సెమీఫైనల్ చేరింది. సెమీ ఫైనల్లో విశాఖపట్నం జట్టు చేతిలో ఓటమి పాలైంది. అనంతరం మూడు, నాలుగు స్థానాల కోసం నిర్వహించిన పోటీల్లో తూర్పుగోదావరి జిల్లాజట్టుపై గెలిచి మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. ప్రకాశం జిల్లా విజయాల్లో పాలు పంచుకున్న చిర్రికూరపాడు విద్యార్థినులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.అనురాధ, వ్యాయామ ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది ,అండర్-19 స్కూల్ గేమ్స్ సెక్రటరీ, గ్రామస్తులు అభినందించారు.

న్యాయవాదులను సన్మానిస్తున్న కళాశాల ప్రిన్సిపల్

'పేస్'లో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో న్యాయమైన హక్కులు ప్రతి బాలికకు (లీగల్ రైట్స్ ఫర్ ఎవరీ గర్ల్) అనే అంశంపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సదస్సు ముఖ్యఅతిథులుగా ఏపీ హైకోర్టు అడ్వకేట్లు దీపలత, సురేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపలత మాట్లాడుతూ మహిళలు తమ జీవితంలో మెరుగైన స్థాయిని చేరుకోవడానికి, సమాజంలో అనేక ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కోవడానికి, ధైర్యంగా అనేక అంశాలను అధిగమించడానికి మన రాజ్యాంగంలోని మహిళా హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. మహిళా హక్కులు తెలుసుకోవడమే కాక వాటిని వినియోగించుకోవాలన్నారు. సురేష్‌బాబు మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళలు ఎక్కడైనా ఎప్పుడైనా ఎలాంటి పరిస్థితులైన ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ ప్రిన్సిపల్ డాక్టర్ జివికె.మూర్తి, అకాడమిక్ డీన్ డాక్టర్ సివి.సుబ్బారావు , డీన్‌ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ రూప అక్కేష్, అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ వీరాంజనేయులు, ఎఒ రమణ బాబు, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ వైష్ణవి, కళాశాల మహిళా సిబ్బంది విద్యార్థినులు, పాలిటెక్నిక్ కళాశాల మహిళా సిబ్బంది, విద్యార్థినులు, ఎంబిఎ మహిళా సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

రహదారిపై గుంతలతో ఇక్కట్లు

ప్రజాశక్తి-పొన్నలూరు

మండలపరిధిలోని రెడ్డిపాలెం నుంచి చెరుకూరు మీదుగా సుంకిరెడ్డిపాలెం వెళ్లే రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు, వాహన చోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి సమయంలో గుంతలు కానరాక వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిపై గుంతలకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గొడుగులు అందజేస్తున్న తోకల కృష్ణమోహన్

చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

రోటరీ క్లబ్ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ రూ.25వేల విలువైన 10 గొడుగులను చిరు వ్యాపారులకు సోమవారం బహూకరించారు. తహశీల్దారు పి బ్రహ్మయ్య చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి కోమటి ఆంజనేయులు, కోశాధికారి పంబి సదానందరెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్ భవనం రాజగోపాలరెడ్డి, నాగభైర శ్రీనివాసరావు, ఎవి కృష్ణారావు, కారుమూడి సుబ్బారెడ్డి, పాబోలు ఉదయభాస్కర్, పోలిశెట్టి చంద్రం, కోట శ్రీనివాసరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, ముప్పంగి వెంకటసుబ్బయ్య, కొల్లా సుబ్బారావు పాల్గొన్నారు.

తీరంలో సాగర హారతి ఇస్తున్న భక్తులు

సముద్రతీరంలో సాగర హారతి

ప్రజాశక్తి - చీరాల

వాడరేవు సముద్ర తీరంలోని ఆంజనేయ స్వామి విగ్రహం ఎదురుగా కార్తిక సోమవారం సందర్భంగా సాగర హారతిని శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు, అర్చక స్వాములు, వేద పండితులు కారంచేటి నగేష్ కుమార్, వీట వెంకటేష్, హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో శివ పార్వతుల పూజ, సముద్ర హారతి నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వాలా నరసింహారావు, డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడారు. కార్తిక పౌర్ణమి రోజున హైందవ శంఖారావంలో భాగంగా వాడరేవు నందు 15న శుక్రవారం సాయంత్రం భజన, సాగర తీరాన శివాభిషేకం, సాముహిక సాగర హారతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గోపి, రఘు, శ్రీ మహాలక్ష్మి మహిళా భజన బృందం సభ్యులు, ఓడరేవు ప్రజలు పాల్గొన్నారు.

గ్రామంలో అవగాహన ర్యాలి నిర్వహిస్తున్న సిబ్బంది

జ్వరపీడితులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - కారంచేడు

గ్రామంలో నమోదైన కేసులో డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లు అనుమానంతో పరీక్షలకు పంపినట్లు వైద్యాధి కారులు తెలిపారు. పిహెచ్‌సి సిబ్బంది అప్రమత్తం అయ్యారు. పంచాయతీ సెక్రటరీ సత్యనారాయణ, పారిశుద్ధ్య కార్మికుల ఆధ్వర్యంలో సచివాలయం 2 పరిధిలో పారిశుద్ధ్య పనులు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శాంతి ప్రియ స్థానిక ప్రజలకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం లక్ష్మీ తిరుపతమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

13న మండల సమావేశం

ప్రజాశక్తి - మేదరమెట్ల

కొరిశపాడు మండల సర్వసభ్య సమావేశం ఈనెల 13న బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ రాజ్యలక్ష్మి తెలిపారు. ఎంపిపి అధ్యక్షతన జరిగే సమావేశానికి జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు నివాళి

ప్రజాశక్తి - సంతమాగులూరు

స్థానిక గ్రంథాలయం నందు జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా గ్రంథ పాలకుడు బాదం విజయ భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధులు, భారత తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రిటైర్డ్ లెక్చరర్ ఎండి అల్తాఫ్, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అద్దంకి : జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా కేంద్ర తొలి విద్యా శాఖ మంత్రి పండిట్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 126వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ 1888లో మక్కాలో జన్మించిన అబుల్ కలాం భారత స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొన్న సమర యోధుల్లో ప్రముఖుడని తెలిపారు. ఆయన బహుభాషా పండితుడని అన్నారు. స్వతంత్ర భారత తొలి కేంద్ర విద్యా శాఖ మంత్రిగా 11ఏళ్ల పని చేసి ఎన్నో సంస్కరణలు తీసికొచ్చారని తెలిపారు. ఆయన గౌరవార్థం ఆయన జన్మదినమైన నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. కార్యక్రమంలో రోటరీ సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్

బాపట్లలో ఆజాద్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

మలాది శ్రీనివాసరావు, అలహరి హరిప్రసాద్, పసుపులేటి ఆంజనేయులు, ఊటుకూరి రామకోటేశ్వరరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, బాచిన పూర్ణ చంద్రరావు పాల్గొన్నారు.

బాపట్ల : భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రిగా విద్యా రంగంలో సమూల మార్పులకు నాంది పలికి, విద్యాభివృద్ధికి బంగారు బాటలు వేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిర స్మరణీయులని ఎంపిడిఒ బి బాబురావు అన్నారు. ఆజాద్ 136వ జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఆజాద్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయం పరిపాలన అధికారి కె లావణ్య, ఎపిఓ లక్ష్మి నారాయణ, ఎంఆర్‌సి శశి కిరణ్, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వర్ నాయక్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితులకు కిట్లు అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కొద్దిరోజుల క్రితం కృష్ణా నది వరద ముంపుకు గురైన లంక గ్రామాల్లో గుంటూరు దయాసిస్ ఆధ్వర్యంలో ముంబైకి చెందిన అమెరికాన్, హనీవెల్ 2334మంది వరద బాధితులకు పట్ట, చాప, దోమతెర, దుప్పట్లు, వాటర్ శుద్ధి చేసే టాబ్లెట్లు, మహిళలకు అవసరమైన పరికరాలు, నిత్యవసర సరుకులతో కూడిన కిట్లు సోమవారం అందజేశారు. లంక గ్రామాలైన అన్నవరపు లంక, ఆవుల వారిపాలెం, క్రీస్తులంక, పెదలంక, కొత్తగూడెం గ్రామాల్లో ఒక్కొక్కరికి రూ.6వేల విలువైన కిట్లు పంపిణీ చేసినట్లు జిడిఎస్ఎస్ డైరెక్టర్ ఉన్నం కిరణ్ తెలిపారు. వరద ముంపుకు గురైన గ్రామాల్లో ఏదో చేయాలనే తపనతో ముంబైవారిని సహాయం కోరగా అమెరికాన్, హనీవెల్ సహకారంతో గుంటూరు జిల్లాలో ఈ కిట్లను పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కిట్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు. సంస్థ సదుద్దేశంతో లంక గ్రామాల్లో 6వేల మందికి పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

వరద బాధితులకు సహాయం చేస్తున్నా హనీవెల్

ఇప్పటికి 2334 కిట్లను వివిధ గ్రామాల్లో పంపిణీ చేశామని డైరెక్టర్ జయరాజ్ తెలిపారు. ముంబైకి చెందిన అమెరికాన్, హనీవెల్ సంస్థ తరపున వచ్చిన బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రాజెక్టు సభ్యులు సూరిబాబు, రవీంద్ర, అనిత, జ్ఞానసుందర్, బాలస్వామి పర్యవేక్షణలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిడిఎస్ ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి వెంకటరత్నం పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - చీరాల

విద్యుత్ కార్మికుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ అలుపెరగని పోరాటం చేస్తుందని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవి గోపాలరావు అన్నారు. స్థానిక పాపారాజుతోటలోని బాపనమ్మ కళ్యాణ మండపంలో ఎపి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ 1104 చీరాల డివిజన్ సర్వసభ్య సమావేశం ప్రాంతీయ అధ్యక్షులు సిహెచ్ హరికృష్ణ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గత కొన్ని నెలలుగా విద్యుత్ కార్మికులు సుదీర్ఘ కాలం ఎదుర్కుంటున్న సమస్యలపై యాజమాన్యం దృష్టికి తుసుకెళ్లామని అన్నారు. కార్మికుల సమస్యలపై చర్చలు జరగాల్సి ఉందని అన్నారు. విద్యుత్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. కార్మికులకు మెరుగైన వైద్యసదుపాయాలు కల్పించాలని అన్నారు. పెన్షన్ సౌకర్యం లేని ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ

నూతనంగా ఎన్నికైన డివిజన్ కార్యవర్గ సభ్యులు

చూపాలని అన్నారు. అనంతరం చీరాల డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షులు శ్రీనివాసులు, డివిజన్ కార్యదర్శి డి మనోహర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ శివ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చుక్కా రవి బాబు, ట్రెజరర్ పి సురేష్ ఎన్నికయ్యారు. నూతన పాలక వర్గ సభ్యులు డివిజన్ పరిధిలోని కార్మికుల హక్కుల సాధనకు కృషి చేయాలని అన్నారు. డిస్కం కార్యదర్శి ఎన్ శర్మ, డిస్కం అధ్యక్షులు, ప్రాంతీయ కార్యదర్శి ఆర్ సంజీవరావు, రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి సురేష్, రీజినల్ ఆర్గనైజింగ్ సెక్రటరి ఎవి ప్రతాప్ పాల్గొన్నారు.

సూర్యఘర్ సదస్సుకు విద్యుత్ వినియోగదారులకు ఆహ్వానం

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఎన్ఐవిఎన్ అండ్ ఎస్‌జెఆర్ కల్యాణ మండపంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకంపై విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించి రాయితీతో అందిస్తున్నట్లు విద్యుత్ ఈఈ జాన్ ధామస్ సోమవారం తెలిపారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం క్రింద ఇంటిపై 35శాతం ప్రభుత్వ రాయితీతో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తున్నదని అన్నారు. విద్యుత్ సిబ్బంది, సోలార్ సిస్టం వెండర్స్ హాజరు కానున్నన్న సమావేశానికి విద్యుత్ వినియోగదారులు బుధవారం హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సకాలంలో పన్నులు చెల్లించాలి

ప్రజాశక్తి - రేపల్లె

కమిషనర్ సాంబశివరావు

పట్టణ ప్రజలు సకాలంలో ఇంటి పన్ను, కుళాయిలు, ఖాళీ స్థలాల పన్నులు, షాపుల అద్దెలు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కె సాంబశివరావు కోరారు. డిసెంబర్ 31లోపు చెల్లించాలని కోరారు. తన కార్యాలయంలో సోమవారం మాట్లాడారు. పట్టణ ప్రజలు ఇంటి పన్నుల కన్న ఎక్కువగా నీటి పన్ను చెల్లించాల్సి ఉందని అన్నారు. డిసెంబర్ 31లోపు నీటి పన్ను చెల్లించకపోతే కుళాయి కనెక్షన్లు తొలగిస్తామని హెచ్చరించారు.

రైతులతో మాట్లాడుతున్న ఎఓ కొర్రపాటి వెంకటకృష్ణ

అపరాలు సాగు చేసుకోవాలి

ప్రజాశక్తి - అద్దంకి

పొగాకుకు ప్రత్యామ్నాయ పంటగా అపరాలు సాగు చేసుకోవాలని ఎఓ కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. నాగులపాడు, వెంకటాపురం గ్రామాల్లో రైతులకు సోమవారం శిక్షణ నిర్వహించారు. పొగాకు ఉత్పత్తుల వలన ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. ధరలు ఉన్నాయని పొగాకు సాగుపై దృష్టి పెడుతున్నారని, దీని వలన ధరలు పతనమై నష్టాలు చవిచూడాల్సి వస్తుందని అన్నారు. రాయితీపై శనగలు అందిస్తున్నామని, పొగాకు ప్రత్యామ్నాయంగా శనగ, మినుము, మొక్కజొన్న, జొన్న పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. శనగలో తప్పనిసరిగా ట్రైకో డర్మా విరిడి ద్వారా కెజి విత్తనానికి 5గ్రాములు కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్నలో కత్తెరపురుగు, మినుములో రసం పీల్చుపురుగు, పల్లాకు తెగులు నివారణపై అవగాహన కల్పించారు. ఎఇఒ కోటేశ్వరరావు, వివిఎ అనూష, సీత పాల్గొన్నారు.

దత్తక్షేత్రంలో శంకుస్థాపన

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక దత్తక్షేత్రం నందు కార్తీక మాస దశమి సందర్భంగా రామ స్తూపం నిర్మాణానికి ఆదిలక్ష్మి చేతుల మీదుగా సోమవారం శంకుస్థాపన చేశారు. డిసెంబర్లో జరగబోవు దత్త జయంతి ఉత్సవాల్లో భక్తులు పాల్గొనాలని కోరారు. దత్త క్షేత్రం కన్వీనర్ కె ప్రమీలదేవి, అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి నున్నా శివప్రసాదరావు, కరణం మురళీకృష్ణ, వెంకటప్పయ్య, దోగుపర్తి రాంబాబు, చోడె శ్రీనివాసరావు, పెనుగొండ రాజేశ్వరి, బండ్ల చంద్ర, శిఖాకొల్లి చంద్రకళ, బి వెంకట్రావు, పురోహితులు మృత్యుంజయుడు పాల్గొన్నారు.

భక్తులకు అల్పాహారం పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

కార్తీక సోమవారం సందర్భంగా మండలంలోని మణికేశ్వరంలో వెంచేసిన శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. కార్తీక సోమవారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. మోదేపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసరావు భక్తులకు పులిహోర ప్రసాదం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, అంజయ్య, ఈఓ వాసు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అభ్యంతరాలు తెలపండి

ప్రజాశక్తి - యద్దనపూడి

నీటి వినియోగ దారుల సంఘాల ఓటర్ల జాబితాను స్థానిక తహశీల్దారు కార్యాలయం, పూనూరు, యనమదల గ్రామ సచివాలయాల నందు ఈ నెల 10న నోటీసు బోర్డులో ప్రకటించినట్లు తహశీల్దారు రవి కుమార్ తెలిపారు. రైతులు ఓటర్ల జాబితాను పరిశీలించుకొని ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 11, 12 తేదీల్లో తహశీల్దారు కార్యాలయం నందు తెలియజేయాలని కోరారు. 13న అభ్యంతరాలు పరిష్కరించి తుది జాబిత ప్రచురించనున్నట్లు తెలిపారు.

అక్కయ్యచౌదరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఏలూరి

అక్కయ్య చౌదరికి ఘన నివాళి

ప్రజాశక్తి - కారంచేడు

తెలుగుదేశం సీనియర్ నాయకులు, పర్చూరు ఎఎంసి మాజీ చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి చిత్రపటానికి పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు సోమవారం నివాళులర్పించారు. యార్లగడ్డ అక్కయ్య చౌదరి ఇటీవల మృతి చెందిన సంగతి తెలిసిందే. అప్పుడు విదేశాల్లో ఉన్న ఏలూరి స్వదేశానికి వచ్చిన అనంతరం సోమవారం అసెంబ్లీ సమావేశాలకు హాజంయ్యారు. సమావేశం అనంతరం కారంచేడు వచ్చి అక్కయ్య చౌదరి స్వగృహానికి చేరుకు న్నారు. అక్కయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అక్కయ్య చౌదరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కయ్య చౌదరి మృతి కుటుంబా నికే కాకుండా తెలుగుదేశంకు తీరని లోటని ఆయన చెప్పారు. అక్కయ్య చౌదరి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ సలగల రాజశేఖర బాబు, టిడిపి మండల అధ్యక్షులు తిరుమల శెట్టి శ్రీహరి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన అధ్యక్షుడు రాసంశెట్టి మహేష్

అధికారుల వైఫల్యంతోనే నాటుసారా తయారీ

ప్రజాశక్తి - రేపల్లె

కూటమి సర్కార్‌కు మచ్చ తెచ్చే విధంగా నాటు సార తయారీ, అక్రమ మద్యం విక్రయాలకు పాల్పతే ఎవరినైనా ప్రశ్నిస్తామని జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ హెచ్చరించారు. స్థానిక జనసేన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపేందుకు కృషి చేస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్ పేరు అడ్డం పెట్టుకుని ఎవరైనా అక్రమాలకు పాల్పడితే తాము ప్రశ్నిస్తామని తెలిపారు. రహదారుల అభివృద్ధితోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లు వేస్తూ అభివృద్ధిని పరుగు పెట్టిస్తుంటే నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు అంటూ వార్తల రావటం దురదృష్ట కరమని అన్నారు. బెల్టుషాపుల వ్యవహారంపై మంత్రి సోదరులు శివ ప్రసాద్ కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించినట్లు చెప్పా రు. చట్టబద్ధంగా వైన్ షాపులు నిర్వహిస్తూ అనుమ తులు లేని బెల్టుషాపులకు మద్యం బాటిళ్లు సరఫరా చేస్తున్న వైన్ షాపుల మీద చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవస్థలను సరిచేసేలా హుందాగా వ్యవహ రించాలని అన్నారు. నాటు సారా, బెల్టు షాపుల వివరాలు సేకరించి అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి చర్యలు తీసుకునేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఈపూరి సురేష్, మలిశెట్టి సాయి, పేరంశెట్టి వాసు, అల్లంశెట్టి గోవర్ధన్, పరిశా పవన్ కళ్యాణ్, భూపతి కోఠి పాల్గొన్నారు.

మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని తూర్పు తక్కెళ్ళపాడు గ్రామంలో పాలపర్తి ఏడుకొండలు అనే వ్యక్తి అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందడంతో వెళ్లి పట్టుకున్నట్లు ఎస్ఐ హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. అతని దగ్గర 10 మద్యం సీసాలు దొరికినట్లు తెలిపారు. రూ.1500 విలువచేసే మధ్యన్నీ అతని వద్ద నుండి స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బందిపై కత్తితో దాడి

- దాడికి పాల్పడిన టెక్నికల్ అసిస్టెంట్
- పోలీసు స్టేషన్లో లొంగిపోయిన ముద్దాయి

ప్రజాశక్తి - పర్చూరు

గాయపడ్డ మొహిద్దీన్

ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ కోట రాజేంద్రపాల్ కత్తితో ఎపిఒ, కంప్యూ టర్ ఆపరేటర్‌పై దాడికి పాల్పడ్డ ఘటన స్థానిక ఎన్ఆర్ఇజిఎస్ కార్యాలయంలో సోమవారం జరిగింది. దాడిలో ఎన్ఆర్ఈ జీఎస్ ఎపిఒ బుల్లయ్య, కంప్యూటర్ ఆపరే టర్ ఖాదర్ మోహిద్దిన్ గాయపడగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. దాడికి పాల్పడిన టెక్నికల్ అసిస్టెంట్ రాజేంద్ర కత్తిని పడేసి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. పోలీసులు అతనిని అదుపులోకి తీసు కొని విచారిస్తు న్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం టెక్నికల్ అసిస్టెంట్ తన విధులకు తరచూ గైర్హాజరు అవుతుండ డంతో హాజరుకావాలని చెప్పడంతో పాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అందుకు తమపై కక్షగట్టి దాడికి పాల్పడ్డట్లు పేర్కొ న్నారు. తాము భోజనం చేస్తుండగా ఒకసారి గా తమపై కత్తితో దాడికి పాల్పడ్డాడని తెలి పారు. తామి ఇద్దరు తీవ్రంగా ప్రతికటించా మని తెలిపారు. కత్తిని పడేసి వెళ్లిపోయాడని చెప్పారు. దాడిలో కంప్యూటర్ ఆపరేటర్ ముఖంపై రక్త గాయం కాగా ఎపిఒ మెడపై మోదడంతో మెడ వాచింది. ఒకసారిగా కత్తితో దాడికి పాల్పడటంతో భయభ్రాంతులకు గురై వణికిపోయారు. అదృష్టవశాత్తు చిన్న గాయాలతో ఇరువురు బయటపడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు ఇద్దరూ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి - రేపల్లె

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం నిర్వహించారు. ఆర్‌డిఒ ఎన్ రామలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఐదుగురు సమస్యలపై వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈపురులంకకు చెందిన కలపాల పెద్దయ్య తనకు లంక గ్రామంలో ఉన్న భూమి అన్యా క్రాంతమైనట్లు తన అర్జీలో పేర్కొన్నాడని తెలిపారు. అడవులదీవికి చెందిన బడుగు రాంబాబు తమ గ్రామ సర్వే నెంబరు 377/4లో 91 సెంట్లు భూమి కలదని, సత్ర భూమి నందు 71సెంట్లు మాత్రమే ఆన్లైన్ చేశారని, తక్కిన 20 సెంట్లు ఆన్లైన్ నందు నమోదు చేయాలని కోరుతూ అర్జీ ఇచ్చారని తెలి పారు. ఓలేరు నుండి రబ్బా సాంబ శివరావుకు లంక భూమి పట్టా మంజూరు చేయాలని వినతి పత్రం ఇచ్చా రని తెలిపారు. రేపల్లె మండలం నల్లూరి నార్త్ గ్రామానికి చెందిన పుట్టగుంట బుచ్చి రామయ్య, నల్లూరు నార్త్ గ్రామంలోని కొల్లి శేషకృష్ణ గత 20ఏళ్ల నుండి నీటి తీరువ బకాయిలు చెల్లించుటలేదని, అనుమతి లేకుండా పంట

వినతులు స్వీకరిస్తున్న ఆర్‌డిఒ రామలక్ష్మి

భూములను రొయ్యల చెరువులుగా మార్చుతు న్నాడని, అనుమతి లేకుండా బోర్లు వేసి ఉన్నారని, అనుమతి లేకుండా 20ఎకరాల భూమిలో 3వేల ట్రాక్టర్ల మట్టి త్రవ్వి అక్రమంగా అమ్ముకున్నాడని, వీటన్నిటిపై విచారణ చేయాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఓలేరు గ్రామం నుంచి ఓలేటి వీరరాఘవయ్య తాను రిటైర్డ్ ఉద్యోగినని, తనకు 2022 నుంచి రావాల్సిన బకాయిలు చెల్లించాలని కోరుతూ ధరకాస్తు చేసుకున్నారని తెలిపారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - కర్లపాలెం

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే యూనియన్ బ్యాంక్ లక్ష్యమని బ్యాంక్ మేనేజర్ కె మానస అన్నారు. స్థానిక బ్యాంకు ఆవరణలో బ్యాంకు 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. 1973లో కర్లపాలెంలో యూనియన్ బ్యాంక్ బ్రాంచి ప్రారంభించినట్లు తెలిపారు. దాదాపు 30 వేల మంది ఖాతాదారులతో కొనసాగుతుందని అన్నారు. ఖాతాదారు లకు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫీసర్స్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మెండు మహేంద్ర భాస్కరరావు మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ 1919లో 4బ్రాంచిలతో ప్రారంభించి నేటికి 8005 బ్రాంచిలు, 9వేల ఎటిఎంలతో దేశవ్యాప్తంగా విస్తరించి నట్లు తెలిపారు. చిన్న వృత్తి, వ్యవసాయ దారులు, చేతి వృత్తుల వారు, స్వయం సహాయక సంఘాలకు, చిన్న, పెద్ద పరిశ్రమలకు అనేక రంగాల వారికి తమ బ్యాంకు

కేకు కట్ చేస్తున్న యూనియన్ బ్యాంక్ మేనేజర్ కె మానస

ఆర్థిక సాయం అందిస్తూ దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ప్రస్తుతం ఎండి, సీఈఓ మని మెక్కలాయ్ వివిధ రంగాల్లో బ్యాంక్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎపిఎం శ్రీని వాసరెడ్డి, డిప్యూటీ మేనేజర్ భాను, అనీషా, మనోజ్, గోపి, జగదీష్ కుమార్, రాజమోహన్‌రెడ్డి, జనకమహారాజ్, ప్రసాద్, జ్యోతి పాల్గొన్నారు.

గ్రామాల మధ్య ఇసుక లోడింగ్ వివాదాలపై చర్చ

ప్రజాశక్తి - కొల్లూరు

ఇసుక వివాదంపై చర్చిస్తున్న తహశీల్దారు

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధా నం గ్రామాల మధ్య వివాదాలకు దారితీస్తుంది. జువ్వలపాలెం ఇసు క రీచ్‌లో ఇతర గ్రామాల నుంచి వచ్చి ట్రాక్టర్ల లోడ్ చేసుకొ నడాని కి వీలు లేదని, తమ గ్రామస్తులే లోడింగ్ చేస్తారని జువ్వలపాలెం గ్రామస్తులు చెప్పడంతో నది పరివాహ ప్రాంతాలైన గుంటూరు గూడెం, కిష్కిందపాలెం గ్రామ స్తులు లోడ్ చేసిన ట్రాక్టర్లు తమ ఊరి మీదగా వెళ్లడానికి వీలులేదని ఆపారు. కృష్ణా నది వరదల వల్ల తాము కూడా నష్టపో యామని, ప్రస్తుతానికి తమకు ఎలాంటి పనులు లేవు కాబట్టి తాము కూడా లోడింగ్ పనుల్లో భాగస్వాములం అవుతామని చెప్పడంతో ఇరు గ్రామాల మధ్య వివాదాలు మొదలయ్యా యి. తహశీల్దారు ఆర్ వెంకటేశ్వర్లు దగ్గరికి వివాదం చేరడంతో తహశీల్దా రు మైనింగ్ అధికారులు, ఎస్ఐ ఏడుకొండలు, తెలుగుదేశం అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, సిపిఎం నాయ కులు టి సురేష్, సర్పంచ్, పెద్దలతో చర్చించా రు. ఎవరు గొడవలు పడొద్దని, పది రోజుల్లో ప్రభుత్వం విధి విధానాలు వస్తాయని, అప్పుడు సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. అప్పటిదాకా మిగతా గ్రామస్తులు లోడింగ్ చేసుకునే విధంగా సహకరించాలని వివరించారు. ఏమైనా సమస్య లు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామ స్థులు గొడవలు పడొద్దని, లోడ్ చేసినందుకు రూ.500 మించి తీసుకోరాదని గ్రామస్తులకు తహశీల్దారు చెప్పారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు శిద్ధి బుచ్చేశ్వరరావు

ఎంఎల్ఏ ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి

ప్రజాశక్తి - చీరాల

ఎన్నికల ప్రచారంలో దేవాంగపురి స్మశాన వాటిక అభివృద్ధికి కృషి చేస్తానని ఎంఎల్ఎ కొండయ్య ఇచ్చిన హామీని గెలిచాక వెంటనే నెరవేర్చటం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని టిడిపి నాయకులు, మాజీ ఎంపిటిసి శిద్ధి బుచ్చేశ్వరరావు అన్నారు. మండలంలోని దేవాంగపరి స్మశాన వాటికలో ఎంఎల్ఎ కొండయ్య ఆదేశాలతో అధికారులు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. గతంలో స్మశాన వాటిక అంతా అడవిలా తయారైందని, ఎన్నిసార్లు పాలకులు, అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. నూతనంగా ఎన్నికైన ఎంఎల్ఎ కొండయ్య ప్రజల సమస్యలు గుర్తించి వెంటనే జెసిబితో అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. దేవాంగపురి పంచాయితీలో రూ.50లక్షల నిధులతో రోడ్ల నిర్మాణం చేయడుతున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట గెలిచాక అమలు చేయటం పట్ల ప్రజలందరూ కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు.

అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి - సంతమాగులూరు

పల్నాడు జిల్లా గురజాలకు చెందిన పి వెంకటరామిరెడ్డి అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పట్టాభి రామయ్య తెలిపారు. సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, మరి కొంత మంది మంత్రులు, ఎమ్మెల్యేలపై వెంకటరామిరెడ్డి ఫేస్ బుక్ వేదికగా అసబ్యకరమైన కామెంట్స్‌తో పోస్టులు పెట్టాడని పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా సమాజంలో వర్గ విభేదాలు సృష్టించి రెచ్చగొట్టి గొడవలు జరిగే విధంగా ప్రోత్సహిస్తు న్నాడని తెలిపారు. మండలంలోని మిన్నెకల్లు గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు వసంత వేణు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంకటరామిరెడ్డిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పంగులూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హెూం మంత్రి వంగలపూడి అనితపై యూట్యూబ్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన మండలంలోని చందలూరు గ్రామానికి చెందిన పంచి ప్రభాకర్‌పై కేసు నమోదు చేసినట్లు రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబు సోమవారం తెలిపారు. చందలూరుకు చెందిన తెలుగుదేశం నాయకులు మురకొండ సుబ్బారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రభాకర్‌పై ఆదివారం నాడు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - రేపల్లె

పూజలు చేస్తున్న శివప్రసాద్

కార్తీక మాసం సందర్భంగా మండ లంలోని బాల కోటే శ్వరస్వామి ఆల యంలో టిడిపి సీనియర్ నాయ కులు అనగాని శివప్రసాద్ విశేష పూజలు, అభిషేక ములు చేయించారు. ఆలయ అర్చకులు రమేష్ పూజ నిర్వహించి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నర్రా సుబ్బయ్య, తాత ఏడుకొండలు, శంకర్, మల్లికార్జునరావు, సత్యనారాయణ, జనసేన నాయకులు దేవగిరి శంకర్, సాయి, సర్పంచ్ లోయ బాబు, నాంచారయ్య, భూపతి హరి ప్రసాద్ పాల్గొన్నారు.

అర్జీలకు శాశ్వత పరిష్కారం: ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజల నుంచి అర్జీలు పునరావతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. మొత్తం 37 మంది అర్జీలను అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పి.జి.ఆర్.ఎస్ ఇంచార్జ్ సీఐ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

భారాలు మోపే బడ్జెట్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర అర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోమవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్ ప్రజలపై భారాలు మోపేదిగా ఉందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. రాష్ట్రంలో అన్ని రంగాల సంక్షేమానికి ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేసినట్లు కూటమి నేతలు పేర్కొంటున్నారు. బడ్జెట్‌లో వివిధ పార్టీల నాయకులు వారి అభిప్రాయాలు వెల్లడించారు. అవన్నీ వారి మాటల్లోనే..

మోసపూరిత బడ్జెట్

వైసిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల ప్రకాశం జిల్లాకు ఒరిగిందేమీ లేదు. ఈ బడ్జెట్ జిల్లా ప్రజల ఆశలపై నీళ్లు చల్లింది. వెలిగొండ ప్రాజెక్ట్‌కు నిధులు కేటాయించకపోవడం దుర్మార్గం. మార్కాపురంలో ఏర్పాటు చేస్తున్న మెడికల్ కాలేజీకి నిధులు ఇవ్వలేదు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ అభివద్ధికి నిధులు కేటాయింపులు శూన్యం. పట్టణ ప్రాంతాలలో పేదలకు రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. ప్రకాశం జిల్లాకు మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి. వెలుగొండ ప్రాజెక్ట్ కు నిధులు కేటాయించాలి.

ప్రజలపై భారాలు మోపే బడ్జెట్

సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలపై భారాలు మోపే విధంగా ఉంది. బడ్జెట్ రూ.2,94,427.25 కోట్లు. అంకెలు ఘనంగా ఉన్నా ఇందులో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు రూ.1,02,48,000 ఎలా పూడ్చుకుంటారో చూపలేదు. జల వనరులకు రూ.16,705 కోట్లు కేటాయించారు. ఇది ఏ మూలకూ సరిపోదు. వెలిగొండ ప్రాజెక్టుకు నాలుగు వేల కోట్లు కావాలి. ఈ ఏడాది కనీసం రూ.2000 కోట్లు కేటాయించాలి. జిల్లాలో పెండింగ్‌లోని గుండ్లకమ్మ, రామతీర్థం, సంగమేశ్వర ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి. ముఖ్యంగా వెలిగొండ ప్రాజెక్ట్ అటకెక్కించే విధంగా బడ్జెట్ ఉంది. ప్రకాశం జిల్లాకు న్యాయం చేసి వెలిగొండకు నిధులు కేటాయించాలి.

మాటల గారడీ బడ్జెట్

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మాటల గారడీల బడ్జెట్. ప్రకాశం జిల్లా వాసుల ఆశలపై నీళ్లు చల్లిన బడ్జెట్. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలకు నిధులు ఎక్కడ ప్రకటించలేదు. ఇళ్ల స్థలాలకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు కేటాయింపునకు బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజల ఆశా కిరణం వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం తిరిగి అటకెక్కే పరిస్థితి నెలకొంది. బడ్జెట్‌లో జిల్లా కేటాయింపులపై ప్రజాప్రతినిధులు స్పందించాలి.

సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 2024-25 సంవత్సరానికి రూ.2.94 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సంక్షేమానికి, అభివద్ధికి పెద్ద పీటవేశారు. వ్యవసాయ రంగానికి రూ.43,402 కోట్ల ప్రత్యేక బడ్జెటుతో పాటు మిగతా రంగాలకు బడ్జెటులో సముచిత స్థానం కల్పించారు. సంకీర్ణ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన తీర్పుకనుగుణంగా ఆరోగ్యం, విద్య, జ్ఞానం, నైపుణ్యం, సంపద కలుగజేయడమే లక్ష్యంగా బడ్జెట్ రూపొందించడం ప్రశంసనీయం. పశ్చిమప్రకాశం జీవనాడి వెలిగొండ ప్రాజెక్ట్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. విభజనతో ఆర్థిక లోటుతో పాటు, గత ప్రభుత్వ పాలనలో అన్నిరంగాలలో బాగా వెనుకబడిన రాష్ట్ర ప్రగతి పునర్నిర్మాణానికి పాటుపడుతున్న సిఎం నారా చంద్రబాబునాయుడు, ఆర్థిక శాఖ మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలియజేస్తున్నా..

ఎన్నికల హామీలకు చోటు ఏదీ.?

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలకు నిర్దిష్టమైన కేటాయింపులు లేవు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. మహిళా శక్తి పథకానికి నిర్దిష్టమైన కేటాయింపులు లేవు. 19 సంవత్సరాల నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని, మహిళలకు ఏడాదికి 18 వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. వీటికి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం ప్రజలను వంచించడమే.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

మహనీయుల స్ఫూర్తితో దేశాభివృద్ధికి తోడ్పాటు

బాపట్లలో నివాళులర్పిస్తున్న కలెక్టర్ వెంకటమురళి, ఒంగోలులో నివాళులర్పిస్తున్న కలెక్టర్ అన్సారియా

కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మహనీయుల స్ఫూర్తితో దేశాభివద్ధికి మన వంతు తోడ్పాటునందించాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 137వ జయంతి వేడుకలు మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి కలెక్టర్ వెంకటమురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్ పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ పురుషోత్తం, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి గ్లోరియా, ముస్లిం పెద్దలు అలీపుల్లా ఖాన్, అబ్దుల్ రషీద్ పాల్గొన్నారు.

'మౌలానా' అడుగుజాడల్లో నడవాలి

ఒంగోలు కలెక్టరేట్: విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన మహనీయులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని, వారి అడుగుజాడల్లో నేటి యువత ముందుకు నడవాల్సిన అవసరం వుందని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. తొలుత మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని పాత మార్కెట్ సెంటర్, సెయింట్ థెరిస్సా చర్చి ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి కలెక్టర్‌తో పాటు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఒంగోలులోని సెయింట్ థెరిస్సా హైస్కూల్ ఆవరణము ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, మైనార్టీ నాయకులు కపిల్ భాషా, హనీఫ్ ఖాన్, షేక్ సైదా, ఖలీఫాతుల్లా బాషా, గౌస్, పాదర్ పాల్ పాల్గొని ప్రసంగించారు.

మీకోసం అర్జీలకు నాణ్యమైన పరిష్కారం

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో వచ్చిన అర్జీలపై జిల్లా అధికారులు తక్షణమే స్పందించి, సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, వరకుమార్‌తో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో 269 వినతులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో జడ్పీ సిఈఒ శ్రీ బి. చిరంజీవి, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ పీడీ టి.వసుంధర, డ్వామా పిడి కె. జోసఫ్ కుమార్, ఐసిడిఎస్ పీడీ కెమాధురి, డిపిఓ జి. వెంకట నాయుడు, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్.సురేష్ కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బేబి రాణి, సిపిఓ డి.వెంకటేశ్వర్లు, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రికెట్‌లో 'పోలీస్ జట్టు' విజయం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల క్రికెట్ అసోసియేషన్ వారు నిర్వహించిన 'మ్యాచ్ బాల్ క్రికెట్ టోర్నమెంట్'లో జిల్లా పోలీస్ జట్టు టోర్నమెంట్ విజేతగా నిలిచింది. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి జట్టు సభ్యులను ప్రత్యేకంగా అభినందించి, గెలుపొందిన కప్పును, నగదు బహుమతిని వారికి అందజేశారు. టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో బాపట్ల స్ట్రైకర్స్ జట్టు పై బాపట్ల పోలీస్ జట్టు విజయం సాధించింది. టోర్నమెంట్ విజేతగా నిలిచిన పోలీస్ జట్టుకు కప్పుతో పాటు రూ 20 వేల నగదు బహుమతిని, క్రీడాకారులకు మెడల్స్‌ను నిర్వాహకులు అందించారు.కార్యక్రమంలో అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, ఐటీ కోర్ ఎస్.ఐ నాయబ్ రసూల్, సీసీ హరికష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా 'తాటిపర్తి'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌ను వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎంపిక చేశారు. ఈ మేరకు తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌కు నియామక ఉత్తర్వులు అందాయి. దీంతో సోమవారం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తాడేపల్లిలో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసిన వారిలో వైసీపీ మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, చాపలమడుగు సర్పంచ్ తమ్మినేని సత్యనారాయణరెడ్డి, నాయకులు భూమిరెడ్డి సుబ్బారెడ్డి, తదితరులు ఉన్నారు.

జగన్‌తో తాటిపర్తి

అర్జీదారులకు సత్వరమే న్యాయం చేయాలి

కలెక్టర్ జె.వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వస్తున్న అర్జీలపై అధికారులు ప్రత్యేక దష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలు పరిష్కరించండి అంటూ అర్జీల ద్వారా జిల్లా కలెక్టర్ ను వేడుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు 150 ఆర్జీల ద్వారా తమ సమస్యలను విజ్ఞప్తి చేశారు. అర్జీదారులకు సత్వరమే న్యాయం చేయాలని కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ పాల్గొన్నారు.

వికలాంగులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ

ఏపీ విభిన్న ప్రతిభావంతుల వయోవద్ధుల సహాయ సంస్థ ద్వారా గ్రాడ్యుయేషన్ వికలాంగులకు ల్యాప్‌టాప్‌లను కలెక్టర్ జె.వెంకటమురళి ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ డిఎఎస్‌సిఏసి.జీవోవి.ఇన్' వెబ్ సైట్ లో దరఖాస్తులు చేసుకున్న ఐటిఐ, పాలిటెక్నిక్, గ్రాడ్యుయేషన్ విద్యనభ్యసిస్తున్న దివ్యాంగులందరికీ ప్రభుత్వం ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందజేస్తుందన్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో ఆరుగురు దివ్యాంగులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా రూ.35 వేలు విలువచేసే ల్యాప్‌టాప్‌లు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వార్షికోత్సవ వేడుకల కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఈ నెల 24న ఎన్. టి.ఆర్. కళాక్షేత్రం లో జరిగే కళామిత్రమండలి 18వ వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన కరపత్రాలను కలెక్ట ఏ.తమీమ్‌అన్సారియా, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి సోమవారం సెయింట్ థెరిస్సా పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న కళామిత్ర మండలి(తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమ్మరావును, అవార్డ్స్ కమిటీ చైర్ పర్సన్, నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తమవంతు సహాయ సహకారాలు ఉంటాయని ఎం .పి మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, శ్రీ కష్ణదేవరాయ సాహిత్య సాంస్కతిక సేవా సమితి అధ్యక్షుడు కుర్రా ప్రసాద్ బాబు, ప్రముఖ కవి యు.వి.రత్నం, యువ కవయిత్రి బీరం అరుణ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎంపీ